www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME




తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 146 | సోమవారం | 24, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# నల్గొండ జిల్లాను నెంబర్ 1గా మారుస్తాం..

- 2,000 కోట్లతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రోడ్లు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- ఉగాది నుండి రాష్ట్ర వ్యాప్తంగా సన్నబియ్యం
- సాగర్ ఆయకట్టులో రబీ సీజన్‌లో చివరిగింజ చేతికి వచ్చే వరకు నీరు అందిస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మంత్రులకు ఘనంగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**నల్గొండ,మార్చి23(వార్త వేదిక సూర్య):** ఉగాది నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా హుజూర్నగర్ పట్టణం నుండి పంపిణీ ప్రారంభిస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పాలకవీడు మండలం జానపహాడ్ లోని దర్గా దర్శించుకొని డేక్కన్ సిమెంట్ అతిధి గృహం నందు రాష్ట్ర ఆర్ & బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి జిల్లా అభివృద్ధి పై చర్చించు కున్నారు. అనంతరం ఇట్టి విషయాలను రాష్ట్ర నీటిపారుదల,



పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రెస్ మీట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో వేలకోట్లు ఖర్చు పెట్టి దొడ్డు రకం బియ్యం ఇవ్వటం తో వాటిని తినకుండా కోళ్ల ఫారాలకి, బీర్ల కంపెనిలకి, రీ సైకిలింగ్,కాకినాడ పోర్ట్ ద్వారా అక్రమంగా తరలించి దుర్వినియోగ పర్చారని అందుకే ప్రజల కొరకు ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినేలా సోనియాగాంధీ గారి నాయకత్వంలో ప్రవేశ పెట్టిన ఆహార భద్రత చట్టం ని పటిష్ట పరుస్తూ తెలంగాణ లోని 3.2 కోట్ల మందికి(84 శాతం) కడుపు నింపేలా ఉగాది నాడు ప్రారంభించి ఏప్రిల్ నెల నుండి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం అందిస్తామని తెలిపారు.

ఉమ్మడి జిల్లాలో అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లకి ప్రాధాన్యత నిస్తూ అనుకున్న సమయానికి పూర్తి చేసి జిల్లాను సస్య శ్యామలం చేస్తాం అని తెలిపారు. ఎస్ యల్ బి సి, డిండి ప్రాజెక్ట్, నెల్లికల్లు,నాగార్జున సాగర్ ఎడుమ కాల్వ కి మరమ్మత్తులు, ఎ యమ్ ఆర్ కి మరమ్మతులు చేపిస్తామని ఇటీవలే గంధమల్ల కి క్యాబినెట్ ఆమోదం పొందామని త్వరలో పనులు ప్రారంబిస్తామని తెలిపారు.

కృష్ణ నదిలో నీటి కొరతకు కారణం గత ప్రభుత్వమే అని 512 టి యమ్ సి లు ఆంధ్రకి ఇచ్చి, 299 టి యమ్ సి లకి మాత్రమే తెలంగాణ కి వచ్చేలా ఒప్పందం చేసికున్నారని అలాగే పోతిరెడ్డిపాడు కేపాసిటి పెంచిన, ముచ్చికల్లు వద్ద డబుల్ నీళ్లు ఆంధ్ర వారు తరలించెందుకు గత ప్రభుత్వ పాలకులు సహాయం చేసారని మేము వచ్చాక క్రిష్ణ నది బోర్డు మేనేజ్ మెంట్ తో మాట్లాడుతూ తెలంగాణ వాటాని పెంచేవిదంగా పోరాడుతున్నామని తెలిపారు.శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ తయారు చేసి 5 టి యమ్ సి ల నీరు

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కి తరలించి ఎడమ కాల్వ, ఎ యమ్ ఆర్ ద్వారా నీరు విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు రబీ సీజన్ లో వేసిన వరి ప్రతి గింజ ఇంటికి చేరేంతవరకు సాగు నీరు అందిస్తామని తెలిపారు.

తదుపరి రాష్ట్ర ఆర్ & బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 2000 కోట్లతో పలు రోడ్లు నిర్మించి ఉమ్మడి జిల్లాను అభివృద్ధి లో నెంబర్ 1 గా ఉంచుతామని వివరించారు.ఎస్ ఎల్ బి సి సొరంగం ని గతంలో వై యస్ ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రారంభించి 30 కి మి లు పూర్తి చేశామని తదుపరి వచ్చిన ప్రభుత్వం పదేళ్లు కాళేశ్వరం పేరుతో కాలయాపన చేసి మిగిలిన ప్రాజెక్ట్ లను వదిలేసారని మా ప్రభుత్వం రాగానే యస్ యల్ బి సి సొరంగం

మిగతా 2లో..

- ఎంఎస్ఎంఈ పాలసీ 2024తో పారిశ్రామికవేత్తలకు రాయితీలు
- దావోస్ పర్యటనతో 14,900 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు
- ఈ ఏడాది పరిశ్రమల శాఖకు 3,527 కోట్ల నిధులు
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి రూ. 774 కోట్లు



# పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రంగా తెలంగాణ

**హైదరాబాద్,మార్చి23(వార్త వేదిక సూర్య):** రాష్ట్రం పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రంగా మారుతోంది. 2050 నాటికి తెలంగాణ రాష్ట్రం అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే లక్ష్యంతో మెగా మాస్టర్ ప్లాన్-2050 పాలసీని ప్రభుత్వం రూపొందించింది. హైదరాబాద్ ఒక్క చోటే పారిశ్రామిక ప్రగతి కేంద్రీకృతం కాకుండా, పారిశ్రామిక వికేంద్రీకరణ జరిపి తెలంగాణలోని అన్ని ప్రాంతాలు, హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చెందాలన్నది ఈ పాలసీ ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను ఐటీ, ఫార్మా, హెల్త్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, గార్మెంట్స్, మెటల్ వేర్, చేనేత, ఆభరణాల తయారీ మొదలైన క్లస్టర్లను ఏర్పాటు చేసి, పరిశ్రమలనుఅభివృద్ధి పరచడానికి కావలసిన అన్ని చర్యలు చేపడతున్నారు. అంతేకాకుండా హైదరాబాద్, వరంగల్ పారిశ్రామిక కారిడార్ ను ఎన్‌హెచ్ 163కి ఇరువైపుల ఏర్పాటు చేయనున్నారు.

ఈ ఏడాది జనవరిలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో దావోస్‌లో జరిగిన వార్షిక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐ.టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని, ప్రపంచ పారిశ్రామికవేత్తలను కలిసి వారిని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించారు.

దీంతో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, డిఫెన్స్, డాటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి కీలక రంగాల్లో ఉన్న 16 ప్రపంచ అగ్రగామి కంపెనీలతో సుమారు ఒక లక్ష డెబ్బై ఎనిమిది వేల కోట్ల రూపాయలు (1.78 లక్షల కోట్లు) పెట్టుబడుల ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది పెట్టుబడుల విలువ నాలుగు రెట్లు ఎక్కువ. అమెరికా, సౌత్ కొరియా, సింగపూర్ దేశాల పర్యటనలో ముఖ్యమంత్రి మరో 14,900 కోట్ల రూపాయలు పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్నారు. దీంతో పారిశ్రామిక రంగానికి ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం పెద్దపీట వేసింది. గత ఏడాది బడ్జెట్‌లో రూ. 2543 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఈ సారి పరిశ్రమల శాఖకు ఈ బడ్జెట్ లో 3,527 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు.

# డీలిమిటేషన్‌పై శాసనసభలో తీర్మానం?

- నేడు గ్రాంట్ల అభ్యర్థనలపై సిఎం ప్రతిపాదనలు
- శాసనసభలో ప్రవేశపెట్టనున్న కీలక బిల్లులు

**హైదరాబాద్,మార్చి23(వార్త వేదిక సూర్య):** నియోజకవర్గాల పునర్విభజన విధానంపై రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ ఆందోళన చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం సోమవారం డీ లిమిటేషన్‌పై తీర్మానం పెట్టే అవకాశం ఉన్నట్లు తెలిసింది. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందంటూ ఇటీవల చెన్నైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల సమావేశానికి ఇరు పార్టీల నేతలు హాజరై తమ గళం వినిపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డీ లిమిటేషన్ పై ప్రవేశపెట్టనున్న తీర్మానాన్ని శాసనసభలో ఆమోదించనున్నట్లు సమాచారం. కాగా శాసనసభ సమావేశాల్లో భాగంగా సోమవారం ఎనిమిదవ రోజు 2025 26 సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్ధనలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదనలు ప్రవేశ పెట్టనున్నారు.



పురపాలన, పట్టణాభివృద్ధి కింద రూ. 16436,69,65,000 మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని కోరనున్నారు. అలాగే సాంఘీక సంక్షేమం కింద రూ. 35694,29,95,000 సొమ్ము, గిరిజన సంక్షేమం కింద రూ. 15177,96,06,000 సొమ్ము, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కింద రూ.3590,77,83,000 సొమ్ము మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. ఐటి,పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరిశ్రమలు, వాణిజ్యం కింద రూ.2477,19,60,000 సొమ్ము, సమాచార, సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ల కింద రూ.774,15,69,000 సొమ్ము మంజూరు చేయాలని మంత్రి ప్రతిపాదిస్తారు. అలాగే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పంచాయతీ రాజ్ కింద రూ. 10333,12,96,000 మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. అలాగే గ్రామీణాభివృద్ధి కింద రూ. 13741,43,000, మహిళా శిశు, వికలాంగుల సంక్షేమం కింద రూ. 2792,07,09,000 సొమ్ము ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెనుక బడిన తరగతుల సంక్షేమం కింద రూ. 11405,31, 12,000 మించిన సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు.

# రానున్న రోజుల్లో బిజెపిదే అధికారం

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి**

**చౌటుప్పల్,మార్చి23, (వార్త వేదిక సూర్య):** రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా మునుగోడు అసెంబ్లీ స్థానంలో కూడా బిజెపి విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశము ఎల్లగిరి గ్రామంలోని రీక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి లు పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో మునుగోడులో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిజెపి కార్యకర్తలు గెలవడం ఖాయం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న టువంటి మోసాలను ప్రజలకు వివరించడానికి 25 మార్చి నుండి గ్రామాల్లో బిజెపి కార్యకర్తలు తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీలు ప్రజలకు ఇవ్వకపోగా ఇంకా కుంటి సాకులు చెబుతూ ఈరోజు రేపు అనే విధంగా మభ్యపెడుతూ పూట గడుపుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. 6 గ్యారంటీల్లో ఆసరా పింఛన్లు 4000 ఇస్తానని చెప్పి 2500 ఇస్తున్నటువంటి వైనం, మహిళాలకు మహాలక్ష్మి పథకం 2500,



చదువుకునే బాల బాలికలకు స్కూటీలు ఇస్తానని, నిరుద్యోగులకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి, రైతు భరోసా ఇలాంటివి ఎన్నో పథకాలను ఇస్తా అని చెప్పి ఓట్లు వేయించుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న తర్వాత మాట మార్చి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని కుంటి సాకులు చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతు ప్రజలకు న్యాయం జరిగే విధంగా పోరాటాలు చేయాలన్నారు. అదేవిధంగా ఆందోల్ మైసమ్మ జలసాధన సమితికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. రైతులకు నీరు అందించే విషయంలో మైసమ్మ కత్వ నుండి ఏడు రోజులు 2013 లోనే పాదయాత్ర చేయడం జరిగిందని, ప్రభుత్వం మారి లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోవడం జరిగిం దన్నారు. ఈ జలసాధన సమితికి పార్టీలకతీతంగా పని చేయడానికి సిద్ధమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ చట్టం ద్వారా ఆదాయంతో పాటుగా సమయం కూడా కలిసి రావడం, ఎలక్షన్స్ కి అయ్యే ఖర్చును కూడా తగ్గించుకోవడం జరుగుతుం దన్నారు.

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతోత్సవాలు గ్రామ గ్రామాన నిర్వహిం చాలని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు దూడెల బిక్షం, రమణ గోని శంకర్, కడారి కల్పన, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పాలకూరల జంగయ్య, ఊడుగు యాదయ్య, కట్ట కృష్ణ, బత్తుల జంగయ్య, చినుకుని మల్లేష్, కంది లక్ష్మారెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కాయతి రమేష్, కృష్ణ, భారతరాజు సత్యం, దిండు భాస్కర్, పబ్బ వంశీ, బాలగోని గోవర్ధన్, నామ నరేష్, నూనె మాధవి, రేవల్లి స్వప్న, శ్రీనివాస్ చారి, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, గుర్రం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం

**సిపిఎం పార్టీ చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి**

**చిట్యాల, మార్చి23, (వార్త వేదిక సూర్య):** భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు అమరజీవి భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం పార్టీ చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి తెలిపారు. గుండ్రాంపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94 వ వర్ధంతి కార్యక్రమం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామ్రాజ్యవాదులను ఈ దేశం నుండి వెళ్లగొట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడం కోసం ఉరి కోయ్యలను లెక్కచేయకుండా దేశం కోసం పోరాడిన విప్లవ వీరుడు అమరజీవి భగత్ ఆశయాలను కొనసాగిస్తామని, ఆయన స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, పిన్నింటి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బ కుమారస్వామి, గోపగోని నరసింహ, గోపగోని రామదాసు, అనుముల నాగభూషణం, కత్తుల వినయ్, రెడపాక హరిచంద్ర ప్రసాద్, బుస్సు అశోక్, పంతంగి వెంకటేశం, పోల్ రెడ్డి మహేందర్ రెడ్డి, నమ్ముల బుచ్చయ్య, బొడిగ అంజయ్య, రెడపాక చంద్రయ్య, రత్నం శంకరయ్య, ఎల్లంకి సత్యనారాయణ, నల్లకంటి శ్రీరాములు, బొడిగ యాదయ్య, మండలోజు శ్రీనివాస్, బొడిగె సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాడటమే భగత్ సింగ్ మనమిచ్చే ఘన నివాళి

**- సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్**

**తుర్కపల్లి,మార్చి23, (వార్త వేదిక సూర్య):**
ఆదివారం రోజున తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీసులో 94వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వందేళ్ల క్రితం బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా బ్రిటిషర్ల దోపిడీ,పీడనల నుండి విముక్తి కావాలని 23 సంవత్సరాల అతి చిన్న వయసులో వారిని ఎదిరించి భారతదేశ ప్రజల హృదయాల్లో స్వాతంత్ర్యకాంక్షను రగిలించిన విప్లవ వీరుడు




భగత్ సింగ్ అయన స్నేహితులు రాజ్ గూర్,సుఖ్దేవ్ లు అని వారి స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి నేడు వెర్రిపుంతలు తొక్కుతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు

నాడు భగత్ సింగ్ కేవలం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి విముక్తి పొందడమే కాకుండా స్వాతంత్ర్య అనంతరం స్వదేశి దోపిడీ,పీడనల నుండి విముక్తి కావాలని కోరుకున్న ఏకైక స్వాతంత్ర ఉద్యమకారుడని గుర్తు చేశారు నాడు భగత్ సింగ్ చెప్పినట్లు నేడు స్వదేశంలో దోపిడీ,పీడనలు,దౌర్జన్యాలు, కొనసాగుతున్నాయన్నారు ఒక వ్యక్తి మరొక వ్యక్తిని ఒక జాతి మరొక జాతిని దోపిడీ చేసే విధానంలో మార్పులు వచ్చేదాకా విప్లవం ఉంటుందని విప్లవం అజయమంటూ నినదించిన గొప్ప ముందుచూపు కలిగిన విప్లవకారుడని గుర్తు చేశారు నేడు దేశంలో కొనసాగుతున్న అసమానతలకు, సామ్రాజ్యవాదానికి మతోన్మాదానికి పెట్టుబడు దారి విధానానికి వ్యతిరేకంగా పోరాడే అనేకమంది భగత్ సింగ్ లు నేడు అవసరం ఉందని వారి స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాల్లో యువకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య మహిళా సంఘం మండల కార్యదర్శి ఆవుల కలమ్మ సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం కోట దాసు తదితరులు పాల్గొన్నారు

## డా.ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**భువనగిరి రూరల్,మార్చి23, (వార్త వేదిక సూర్య):**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం కుటుంబాలకు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత సామాజికవేత్త బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఉన్న మజీద్ ఏ అబ్దుల్లా వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా సుమారు 110 కుటుంబాలకు నిత్యవసరాలు సరుకులు అందించడం జరిగింది



ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి, మాజీ జడ్పిటిసిలు సుబ్బురి బీరు మల్లయ్య, సందెల సుధాకర్, మాజీ ఎంపీపీలు కేశపట్నం రమేష్ అతికం లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ్, భువనగిరి టౌన్ పార్టీ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బ గాని వెంకట్ గౌడ్ తాజ్పూర్ మాజీ సర్పంచ్ బొమ్మారం సురేష్ అనంతారం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓరగంటి రమేష్ గౌడ్ కుతాటి సురేష్ వల్లపు విజయ్ కుమార్ పల్లెపాటి రవికుమార్ రాంపల్లి బాతుకు అశోక్ మరియు మాజీ వార్డు సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మరియు ముస్లిం మైనార్టీ సోదరీ సోదరిమణులు మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**జగిత్యాల,మార్చి23, (వార్త వేదిక సూర్య):** పవిత్ర రంజాన్ ఉపవాస దీక్ష సందర్భంగా ముస్లిం సోదరుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారంజగిత్యాల పట్టణంలో ఖిలగడ్డ కమ్యూనిటీ హాల్ మరియు రాయల్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యం లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఖర్జూరం,ఫలహారాలు తినిపించి దీక్షను విరమింప చేసి,ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కుల మత తేడా లేకుండా అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు వారి మతాన్ని ప్రేమిస్తూనే ఇతర మతాలను ఆచారాలను గౌరవించాలని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీ ముస్లిం సోదరుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో మజీద్ లకు,ఆలయాలకు అభివృద్ధికి



నిధులు మంజూరు చేయటం జరిగింది అని గుర్తు చేశారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో డిఎం డబ్ల్యు చత్రు, ఎమ్మార్వో రామ్మోహన్, డి.ఎస్.పి. రఘు చందర్, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, గిరి నాగభూషణం,టివి సూర్యం, అడువల లక్ష్మన్,గోలి శ్రీనివాస్, మన్సూర్, మూజీబ్, ఖజిం అలీ, మసూద్దిన్ అఫ్సర్,మంజూర్



భాయ్,సలావుద్దీన్ మున్న, షాకీర్, బాసిత్ ఖాన్, అధిల్, తాజొద్దిన్, ఫిరోజ్,ఇమ్రాన్,మహ్మద్ ఆలీ,జావేద్, సూఫీ,అహమ్మద్, ఆరిఫ్, ధుమల రాజ్ కుమార్,రాజియుద్దీన్,జిలానీ,సయ్యద్ గౌస్,వీరబత్తినీ శ్రీనివాస్,రహమాన్,సబిర్,జమీల్,ముఖీమ్,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మెంబర్‌గా డాక్టర్ జగన్ గౌడ్

**సన్మానించిన అమరనాథ్ యాదవ్, వారి మిత్రులు**

**న్యూఢిల్లీ, మార్చి23, మార్చి23, (వార్త వేదిక సూర్య):**
ఢిల్లీలో భారత్ గౌరవ రత్న శ్రీ సమాన్ అవార్డ్ కౌన్సిల్ అవార్డ్ సెర్మేని హెూటల్ అశోక ఇంటర్నేషనల్ లో అప్పారేడిప్లలి గ్రామం మండలము మాడుగుల జిల్లా రంగారెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని కి చెందిన డా.జగన్ గౌడ్ సుప్రీంకోర్టు అడ్వకేట్ ప్రజారోగ్య భాదితుల సంఘము అధ్యక్షుడు ని వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మెంబెర్ గా ఎన్నుకొవడం జరిగింది. అతనికి అతనికి సెర్టిఫికెట్స్ అండ్ గుర్తింపు కార్డు ఇవ్వడం జరిగింది ప్రపంచ దేశాల్లో ఉన్న సంస్థ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ అమెరికాలో హెడ్ ఆఫీస్ మన ఇండియాలో ఢిల్లీ లో ఉండడం డా జగన్ సుప్రీం కోర్ట్ అడ్వకేట్ గా ఉండి అంతకుముందు పెద మద్య తరగతి ప్రజలకి ఆరోగ్య పరమైన సమస్యలు పట్ల చాలా పోరాడారు అని ఇతని కృషి గుర్తింపు వల్ల వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గుర్తించి లైఫ్ మెంబర్ గా అవార్డ్ ప్రధానము చేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కిరణ్ సేతు ఢిల్లీ పోలీస్ ఆఫీసర్ మరియు కవిత బజాజ్ చీఫ్ ఎసిక్యూటీవీ ఆఫీసరు మరియు సుమిత్ర ఖాన్ మెంబెర్ ఆఫ్ పార్లమెంట్ లోక్ సభ డా. ఆలోక్ కుమార్ మిశ్రా జాయింట్ సెక్రటరీ ఇండియన్ యూనివర్సిటీ



తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం ఈ సందర్భంగా ఢిల్లీ లో జగన్ గౌడ్ ని వీ ఫౌండేషన్ అధ్యక్షులు అమరనాథ్ యాదవ్, వారి



మిత్రులు ఘనంగా సన్మానించారు మున్ముందు మరిన్ని అవార్డులు గుర్తింపు పొందాలని ఆశించారు.

## సహజ వనరుల సంరక్షకులకు అభినందనలు

**డాక్టర్ రాజేశ్వర్ వాతావరణ మార్పు పరిశోధన కేంద్రం(ఇ.పి.టి.ఆర్.ఐ)**

**హైదారాబాద్, మార్చి23, (వార్త వేదిక సూర్య):**
ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని వాతావరణ మార్పు పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ, సహజ వనరుల సంరక్షణ అనే అంశాలపై రెండు రోజులు సంబంధిత విషయ పరిజ్ఞాన నిపుణులతో అదేవిధంగా పౌర సమాజం తరఫున సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రపంచ జల దినోత్సవం-2025 సందర్భంగా పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధన సంస్థ (ఇపిటిఆర్ఐ) (మార్చి 21-22 ) రెండు రోజుల వర్క్ షాప్ లో వాతావరణ మార్పుకు ప్రకృతి ఆధారిత పరిష్కారంగా ఇంటిగ్రేటెడ్ వాటర్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై జిల్లా స్థాయి క్లైమేట్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ విజ్ఞాన మరియు సాంకేతిక విభాగం (డిఎస్టి) నిధులతో నిర్వహించబడింది. ఇది తెలంగాణ ప్రభుత్వ పర్యావరణ, అటవీ, విజ్ఞాన, సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు ఇపిటిఆర్ఐ డైరెక్టర్ జనరల్ అహ్మద్ నదీమ్ ఐఎఎస్ ఆధ్వర్యములో నిర్వహించబడింది.సంబంధిత ప్రభుత్వ విభాగాలైన ఐ అండ్ క్యాడ్, గ్రామీణ నీటి సరఫరా మొదలైన శాఖల నుండి సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఈఈ లు ఏఈఈ లు వంటి సీనియర్ అధికారులు ఈ వర్క్‌షాప్ లో చురుకుగా పాల్గొన్నారు. పౌర సమాజం నుండి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ బృందం కూడా వర్క్‌షాప్ లో చురుకుగా పాల్గొని సామాజిక దృక్కోణం నుండి ఇంటిగ్రేటెడ్ వాటర్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ పై సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ వర్క్‌షాప్ లో సభ్యులుగా వాతావరణ మార్పు కేంద్రం అధిపతి డాక్టర్ రాజేశ్వర్, డి.ఎస్.టి ప్రాజెక్ట్ నుండి సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్




ఎం. ప్రవీణ్, డాక్టర్ జాల సత్యనారాయణ భూగర్భ జల నిపుణులు, పరిశోధనా సభ్యులు సాధన చాగంటి, పత్లవత్ భాస్కర్ నాయక్ మరియు పోతుగంటి ప్రవీణ్ చారి, మాధవి, లక్ష్మీ నారాయణ మరియు స్టేట్ క్లైమేట్ చేంజ్ అశ్వతికృష్ణ, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సమాజం తరఫున పాల్గొన్న సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులకు వాతావరణ మార్పు పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ రాజేశ్వర్ ఇపిటిఆర్ఐ చేతుల మీదుగా ఔషద మొక్కలు అందజేసి సత్కరిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం వారు చేస్తున్న కృషి నీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్, డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కుమార్ ధరణికోట, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ లకావత్ సిల్మా నాయక్, డిజిఎం జె సరిత, మహిళా విభాగం కన్వీనర్ కె మమత, రోహిణి ప్రియాంక, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.




## నీటి వృధాను అరికడదాం జల సంరక్షణ కోసం కృషి చేద్దాం

**సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి.సురేందర్**

**సరూర్ నగర్, మార్చి23, (వార్త వేదిక సూర్య):**
జలమండలి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మార్చి 22 నుండి మార్చి 31 వరకు జల సంరక్షణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా లింగోజిగూడ అధికారి నగర్ లో నీటి వృధా నీ అరికట్టాలని జల సంరక్షణకు కృషి చేయాలని తెలియజేస్తూ మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించి అనంతరం ర్యాలీ బ్యానర్ ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ మాట్లాడుతూ నగరవాసులకు నీటిని అందించేందుకు జలమండలి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది ఎండాకాలంలో జలాశయాలలో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉంటుంది కావున ఆ సమయంలో మనం నీటిని కొంత పొదుపు చేసుకున్నట్లయితే నీటికి ఇబ్బందులు రాకుండా ఉంటాయన్నారు పైపు తో ఎవరు ఫ్లోర్ కడగటం వాహనాలు కడగటం వంటివి చేయవద్దన్నారు నల్లాలకు తప్పనిసరిగా ఆన్ ఆఫ్ లో బిగించుకోవాలి నల్లాలు లీకేజీ లేకుండా చూసుకోవాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల మహిళలు టిఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్ కె మమత మాట్లాడుతూ మహిళ అన్నింటిలో పొదుపు చేయగలదు గాబట్టి మంచి నీటిని కూడా పొదుపుగా వాడుకుందాం నీటి వృధా ను అరికడదాం అని మహిళా సంఘాల మహిళలకు పిలుపునిచ్చారు. మమతల కోవెల మల్టీపర్పస్ ఎకో ఫ్రెండ్లీ హెల్పింగ్ హాండ్స్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యురాలు రోహిణి ప్రియాంక, ఎస్ యాదమ్మ, ఎ నిర్మల, ఎస్ విజయ లక్ష్మీ, ఎస్ పావణి, కె పద్మ, ఇ శాంతమ్మ, మీన, ఎస్ ప్రమీల, అధికారి నగర్ ప్రసిడెంట్ కె మహేష్, రామచంద్ర వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాను నెంబర్ 1గా మారుస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణం పూర్తి చేయుటకు అమెరికా వెళ్ళి ర్యాబిస్ కంపెనీ తో చర్చించి పనులు ప్రారంభించామని,కానీ పనుల్లో సొరంగం కూలడం దురదృష్టం అని,



బ్రహ్మణవెళ్ళంలకి 200 కోట్లు పదేళ్లు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచారని మేము రాగానే పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించమని తెలిపారు. సోమవారం యస్ యల్ బి సి పనులపై ముఖ్యమంత్రి గారితో సమావేశంలో ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.దేవాదుల ద్వారా సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గం లకి నీరు ఇస్తామని తెలిపారు.

1000 కోట్లతో రైల్వే బ్రిడ్జ్ లు, 140 కోట్లతో దామరచెర్ల వద్ద బ్రిడ్జి నిర్మించేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అనుమతి ఇచ్చారని తెలిపారు.గత పాలకులు

10 టి యమ్‌సిలు నీరు జగన్ మోహన్ రెడ్డికి తాకట్టు పెట్టి నీరు తరలించేలా సహకరించరని అన్నారు. మేము గెలిచిన అప్పుడు నుండి ఇంట్లో ఉండకుండా ప్రజల మధ్యలో ఉంటూ అభివృద్ధి, సంక్షేమంపై నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు పద్మావతి రెడ్డి, బి లక్ష్మా రెడ్డి, జై వీర్ రెడ్డి,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,మందుల సామెల్, వేముల వీరేశం, బాలు నాయక్,బీర్ల ఐలయ్య, అనిల్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీశంకర్ నాయక్, మదర్ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజూ వ్యాయామం ఆరోగ్యకరం

**గోల్డ్స్ జిమ్‌ను ప్రారంభించిన సీనియర్ హీరో నరేష్**

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**
ప్రతి రోజూ వ్యాయామం చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం మన సొంతమని సినీ నటుడు నరేష్ అన్నారు. నానక్రమ్‌గుడాలో గోల్డ్స్ జిమ్ కొత్త శాఖ నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చురుకైన జీవనశైలికి జిమ్ ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. ప్రపంచ



స్థాయి ఫిట్‌నెస్ శిక్షణతో గోల్డ్స్ జిమ్ నిర్వహించడం గర్వంచదగ్గ విషయమన్నారు. ఫిట్‌నెస్ మా జీవితంలో ఒక ముఖ్యమైన భాగం, ఉత్తమ ప్రమాణాలు, సౌకర్యలతో ఫిట్‌నెస్ ప్రేమికులకు గోల్డ్' జిమ్ సేవలను అందిస్తుందని పేర్కొన్నారు. అనంతరం జిమ్ నిర్వాహకులు మాధన్ మోహన్ రాజు, కార్తీక్ పేనాని, చందు, అనిల్ వర్క్ మేనేజింగ్ డైరెక్టర్లు మాట్లాడారు నరేష్ తమ జిమ్ ప్రారంభించడం ఎంతో గౌరవంగా ఉందన్నారు. గోల్డ్స్ జిమ్ 1965 లో స్థాపించబడిన, గోల్డ్స్ జిమ్ అనేది ప్రపంచ ప్రఖ్యాత ఫిట్‌నెస్ బ్రాండ్, ఇది 30 కి పైగా దేశాలలో ఉంది తెలిపారు. ఉత్తమమైన శిక్షణ, అత్యాధునిక పరికరాలతో గోల్డ్స్ జిమ్ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి లక్షలాది మందిని ప్రేరేపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్‌నెస్ ఔత్సాహికులు, జిమ్ నిపుణులు హాజరయ్యారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








# నూతన ఆర్చ్ ప్రారంభోత్సవం

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

ఎల్ బి నగర్,మార్చి 23(వార్త వేదిక సూర్య): ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్ నందు శ్రీ భవాని సమేత నాగలింగేశ్వర స్వామి ఆర్చ్ ప్రారంభోత్సవ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో పలువురు బిఆర్ స్ నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి..

**ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గాండ్ల సంగమేశ్వర్..**

పెద్ద శంకరంపేట, మార్చి 23(వార్త వేదిక సూర్య): బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తిని రగిలించి ఉరికంబం ఎక్కిన భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలని ముదిరాజ్ సంఘం నాయకులు గాండ్ల సంగమేశ్వర్ డిమాండ్ చేశారు.. భగత్



సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించాలన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా భగత్ సింగ్ సుక్దేవ్ రాజ్ గురు ప్రాణత్యాగం నేటి యువతకు స్ఫూర్తి అని అన్నారు ఈ కార్యక్రమం లో వివిధ కుల సంఘాల నాయకులు వల్లబోయిన మాణిక్యం.. నాందేడ్ వివేక్..దాసు.. చాకలి రాములు.. బుగ్గల రాములు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, మార్చి 23(వార్త వేదిక సూర్య):
రంజాన్ మాసం పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ అంబర్ నగర్ అల్ కుబా మాజిద్ లోని ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆదివారం మీడియాతో మాట్లాడుతూ...రంజాన్ పవిత్ర మాసంలోని ఇఫ్తార్ కార్యక్రమాల వల్ల మత సామరస్యం పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ముందుగా ముస్లిం సోదరి సోదరీమణులకు రంజాన్ పండుగా శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్, మస్తాన్ బాబా, గౌస్ బాయి, ఖలీం, కల్లు, పాకసాయి తదితరులు పాల్గొన్నారు

# ఆక్యూపంచేర్ ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న ఆడెం మనోహర్‌కు సర్వీస్ సర్టిఫికెట్‌తో పాటు ప్రశంసలు

గండిపేట్(వార్త వేదిక సూర్య): మణికొండ ప్రాంతానికి చెందిన ఆక్యూపంచేర్ ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న ఆడెం మనోహర్‌ను ఆయన సేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు. జర్మనీ అక్రిడేషన్ కలిగి ఉన్న దక్షిణ భారత దేశంలోని పాండిచ్చేరిలో




పేరుగాంచిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ 2025 వారి ఆధ్వర్యంలో డాక్టర్ కిమ్ అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో ఆయనను సర్వీస్ సర్టిఫికెట్ పాటు ఫిష్ మెడిసిన్ డాక్టర్‌గా సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపి కన్నన్, చీఫ్ జడ్జీ ప్రభు రాజేంద్రన్, డాక్టర్ గణేశన్, డాక్టర్ జార్జ్ ఫ్రియాండ్ పీటర్, డాక్టర్ అంబికా నజారెత్, డాక్టర్ చెల్లదురాయి, డాక్టర్ లక్ష్మీకాంతన్, డాక్టర్ కధిర్వేల్, డాక్టర్ సురేష్‌బాబు, డాక్టర్ వెంకటమరణ తదితరులున్నారు.

# నేటి సమాజంలో యువతకి భగత్ స్ఫూర్తి అవసరం

- మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గనిమల్ల శ్రీరాములు
- మూడ నమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని గురుద్వారా వద్ద వర్ధంతి కార్యక్రమం
- నల్ల చొక్కాలతో స్ఫూర్తినిచ్చే నినాదాలు చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీతో వర్ధంతి కార్యక్రమం
- భగత్ సింగ్ రాసిన నేను ఎందుకు నాస్తికుని అయ్యాను అనే పుస్తకం ప్రతి ఒక్కరు చదవాలి
- ఎమ్ఎన్ఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్ ఆదేశాల మేరకు కార్యక్రమం
- ఈ ఏడాది నుంచి ప్రతి ఏటా ఎమ్ ఎన్ ఎస్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహణకు పిలుపునిచ్చిన జాతీయ అధ్యక్షులు

రంగారెడ్డి/ వార్త వేదిక సూర్య:
నేటీ సమాజంలో యువతకు భగత్ సింగ్ ఆలోచన విధానం, స్ఫూర్తి అవసరమని, దేశంలోని యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గనిమళ్ళ శ్రీరాములు పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాట యోధులు, అమరవీరులు భగత్ సింగ్, సుఖదేవ్, రాజగురుల వర్ధంతి కార్యక్రమాన్ని మూఢనమ్మకాల నిర్మూలనా సంఘం (ఎమ్ ఎమ్ ఎస్) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బైరీ నరేష్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని గురుద్వారా వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తూ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ పాలకులు కమ్యూనిస్టులను, కార్మిక ఉద్యమాలను అనుచడానికి ప్రజా భద్రత బిల్లును,పారిశ్రామిక సంబంధాల బిల్లును తీసుకొచ్చిందన్నారు.దీనికి వ్యతిరేకంగా పార్లమెంటులో పొగ బాంబులు వేసి సంచలనం సృష్టించినారు.భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ముగ్గురు భారత విప్లవానికి నిలువుటద్దమన్నారు. బ్రిటిష్ దుర్మార్గపు పాలనలో చిక్కుకున్న భారతదేశానికి విముక్తి







కలిగించేలా దేశ ప్రజల్లో విప్లవస్ఫూర్తిని నింపిన మహా నాయకులు అన్నారు.ఆనాడు భగత్ సింగ్ మతం వ్యక్తిగత అంశంగా ఉండాలని అది రాజకీయాల్లో చొరబడి మతోన్మాద రూపం తీసుకొచ్చినప్పుడు దాని యొక్క పెద్ద శత్రువుగా ఎదుర్కొన్నట్టుగానే ఎదుర్కోవాలని భగత్ సింగ్ పిలుపునిచ్చారన్నారు.మతం మూఢనమ్మకాల బంధనాల నుండి ప్రజలు తమంతట తాము విముక్తి కి అలవాటు పడాలి అన్నారు.

77 ఏళ్ల తర్వాత మరల ఆనాటి బ్రిటిష్ వ్యతిరేక పోరాటం తరహాలో మరో స్వతంత్ర ఉద్యమానికి నాంది పలకాల్సిన సమయం వచ్చిందన్నారు.బ్రిటీష్ నిర్బంధ కాండ నుంచి భగత్ సింగ్ ఆవిర్భవించినట్టుగానే నేడు కేంద్ర పాలకుల మతోన్మాద వ్యతిరేక పోరాటంలో చరిత్రను తిరగ రాస్తే కొత్తతరం ఆవిర్భ విస్తుందన్నారు. భగత్ సింగ్ లా పోరాడి దేశ సమైక్యతను కాపాడాలన్నారు. భగత్ సింగ్ రాసిన నేను ఎందుకు నాస్తికున్ని అయ్యాను అనే పుస్తకం ప్రతి ఒక్క యువత చదవాలని సూచించారు.మూఢనమ్మకాలు నిములను సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం నుండి ప్రతి ఏటా భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని జరపాలని నిర్ణయించడం జరిగిందని అందులో భాగంగా ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రంగారెడ్డి జిల్లా జిల్లా అధ్యక్షులు గనిమళ్ళ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి కనకయ్య, సహాయ కార్యదర్శి బాబు రావు , వసంత్ కుమార్ ,నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కర్ల నీలకంఠం , సూర్యాపేట అధ్యక్షులు బరిగేలా అంజన్న ,జోగులాంబ జిల్లా అధ్యక్షులు ఎదుల నాగరాజు , జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు నారిమళ్ళ, రాజు ,వెంకన్న ,కరుణాకర్ , నందగిరి లింగయ్య , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి బిందువు : మన ఆత్మ బంధువు

## ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత తప్పనిసరిగా చేసుకోవాలి

చందా నగర్,మార్చి 23(వార్త వేదిక సూర్య):
జలమండలి మరియు అభ్యుదయ రెడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో భారతి నగర్ కాలనీ ఇంకుడు గుంతల పై అవగహన కార్యక్రమం నిర్వాయించడం జరిగిందికాలనీ సొసైటీ మెంబర్స్ పాల్గొని నీటి సమష్య అందరి బాధ్యత అంటూ నినాదాలు చేసారు అభ్యుదయ ఏడ్యూకేషనల్ సొసైటీ అధ్యక్షుడు,అశోక్. భూగర్భ






జలాలు పెంపునకు చేపట్టాల్సిన చెర్యలపై అవగాహనా కల్పించారు వర్ష కాలములో ప్రతి వర్షపునీటి భోట్టునుభూమి లోనికి ఇంకిస్తామని నీటి వృధాను అరికడ్తామని కాలనీ సొసైటీ మెంబెర్స్ ప్రతిన బునారు. అంతరము డీజీమ్ శివా కృష్ణ మాట్లాడుతూ ప్రషుతం జలమండలి ద్వారా జలం జీవం పేరుతో ఇంకుడు గుంతలు నిర్మాణానికి కృషి చేసుంది అన్నారు సమస్త ప్రాణ కోటికి జీవనదారం నీరు అలాంటి నీటిని జాగ్రత్తగా కాపాడుకోవలసిన భాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు భవిష్యత్ లో నీటి సమస్య తలేతే అవకాశం వుంది కాబట్టి ప్రతి ఒకరు నీటి సంరక్షణ చేయవలసిందిగాకోరుకుంటున్నాను కాలనీ ప్రెసిడెంట్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ఒకరోజు అన్నం తినకున్నా బ్రతుగాలం కానీ నీరు లేకుంటే మానవ మనుగడ లేదు ప్రతి ఒకరు ఇంకుడు గుంతలు తవుకొని నీటిని ఇంకెలా చేదాం.కాలనీ ట్రేసురర్ శామ్యూల్ మాట్లాడుతూ డబ్బు కన్నా నీరు చాలా విలువైనది ప్రతి ఒకరు నీటి విలువను తెలుసుకొని నీటిని భోగర్భంలో ఇంకించాలి.అలాగే సెక్రటరీ లక్ష్మాన్ మాట్లాడుతూ వర్షపు నీటిని భద్రంగా దాసుకోవాలి అప్పుడే భావితరాలకు నీటిని సురక్షితముగా అందించగలం.మరియు వాటర్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి అబ్రహం మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు కట్టుకోవాలి అలాగే గేటెడ్ కమ్యూనిటీ లో ఇంజక్షన్ బోర్ వెల్ వేసుకొని వాటి ద్వారా భూగర్భజలాలు అడుగంటి పోకుండా కాపాడుకోవాలని అన్నారు.




# ఆశా వర్కర్ పద్మలతకు టీబీ యూనిట్ అవార్డు

గండిపేట్(వార్త వేదిక సూర్య):
ట్యూబర్క్యులోసిస్ (టీబీ) దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ టీబీ యూనిట్ అవార్డును మైలర్ దేవ్పల్లి డివిజన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్ పద్మలతకు ప్రదానం చేశారు. అదనంగా, ఆమెకు ప్రశంసా పత్రం కూడా అందజేశారు గాంధీ మెడికల్ కాలేజ్ టీవీ యూనిట్ ప్రతినిధులు ఎస్.నరేష్ కుమార్, ఎండీ రహీం,మధు ట్యూబర్క్యులోసిస్ నివారణలో ఆశా వర్కర్ల సేవలను ప్రశంసిం చారు. ఈ అవార్డు నాకు చాలా గర్వకారణం రాజేంద్రనగర్ టీబీ యూనిట్ అవార్డు అందుకున్నందుకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ గుర్తింపు నా మాత్రమే కాదు, నా సహచర ఆశా వర్కర్లకు, డాక్టర్లకు, మరియు ఆరోగ్య సేవల కోసం నిస్వార్థంగా శ్రమిస్తున్న ప్రతి ఒక్కరికీ చెందుతుందన్నారు. ట్యూబర్క్యులోసిస్ నివారణలో ప్రజలకు అవగాహన కల్పించడం, వారి ఆరోగ్య భద్రతకు తోడ్పడడం నా ప్రధాన లక్ష్యం. ఈ ప్రయాణంలో మద్దతు అందించిన గాంధీ మెడికల్ కాలేజ్, టీబి యూనిట్ ప్రతినిధులు, ప్రత్యేకంగా ధన్యవాదాలు. ఈ గుర్తింపు నాకు మరింత ప్రోత్సాహాన్నిస్తుంది.భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లాల్లా డి హెచ్ ఏం ఓ లు, మరియు డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ బీరప్ప దేవాలయంలో మల్లన్న స్వామి కళ్యాణం

గండిపేట్(వార్త వేదిక సూర్య):మణికొండలోని శ్రీ బీరప్ప మల్లన్న



దేవాలయంలో ఆదివారం మల్లన్న స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాలగే శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి దేవాలయ సదనం ప్రారంభించారు. ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైన కళ్యాణ మహోత్సవంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి, జై, సిద్దప్ప, బి.రవికాంత్‌రెడ్డి, రాజేష్, బి.శివకుమార్, సతీష్‌కుమార్, డి.బాబు, పెంటారెడ్డి, కాశీనాథ్, పద్మారవు, కె.రాజురెడ్డి, బి.లక్ష్మణ్, రాజేంద్రప్రసాద్, బీఆర్ఎస్ ప్రెసిడెంట్ సీతారాం ధూళిపాళ, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఆలయ ప్రసిడెంట్ ముత్తల్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, బాబుల్, లక్ష్మయ్య, శ్రీరాములు తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అమర వీరులు భగత్ సింగ్

**-నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి**

గండిపేట్(వార్త వేదిక సూర్య): రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అమర వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ఆశయాలను నిజం చేయడానికి యువత కృషి చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి పిలుపునిచ్చారు.

ఆదివారం, మైలర్ దేవ్ పల్లి డివిజన్, ఓల్డ్ కర్నూల్ రోడ్డు, శ్రీరామ్ నగర్ చౌరస్తా వద్ద షాహిద్ దివస్ సందర్భంగా వీరమరణం పొందిన వీరులకు ఘనంగా ఆదివారం నివాళు



లర్పించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి పాల్గొని, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లాంటి మహనీయుల త్యాగాలు యువతకు మార్గ దర్శకంగా నిలవాలి అని, దేశభక్తిని, సమాజ సేవా స్ఫూర్తిని అందరూ అలవరుచుకోవాలి అని ఆకాంక్షించారు.



## మణికొండ కేపిఆర్ కాలనీ అధ్యక్షులుగా గంగాధర్ ఎన్నిక

గండిపేట్(వార్త వేదిక సూర్య):
మణికొండ మున్సిపాలిటీ కేపిఆర్ కాలనీ అసోసియేషన నూతన పాలకవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఈ.గంగాధర్‌ను పాలకవర్గం సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శేషు, రాజశేఖర్, గణష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సింహరాజారెడ్డి, ఉప కార్యదర్శులుగా లక్ష్మీనారాయణ, రాంబాబు, కోశాధికారిగా వేణు, సలహా దారులుగా, పాలకవర్గం సభ్యులులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి, నాయకులు సిద్ధప్ప, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, శ్రీరాములు, రవి కాంత్‌రెడ్డి, రాజిరెడ్డి, మాజీ అధ్యక్షులు రమణారెడ్డి, మమ్మద్ ఆరిఫ్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

గండిపేట్(వార్త వేదిక సూర్య): రక్తదానం ప్రాణదానంతో సమానం అని భగత్‌సింగ్ యూత్ ప్రెసిడెంట్ అధ్యక్షులు హరీష్ అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని పురస్కరించుకోని హైదర్షాకోట్ రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు



చేశారు.

ఈ సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎన్ కాలనీ ప్రెసిడెంట్ చందు, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి రాముడుయాదవ్, సామాజిక వేత్త రాంప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గుదే యాదమ్మకు నివాళి

మోత్కూరు, మార్చి 23(వార్త వేదిక సూర్య): మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో బా.జ.పా. మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ మాతృమూర్తి యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమె దశ దిన కర్మ సందర్భంగా ఆదివారం నాడు భా.జ.పా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ



ఇంఛార్జి కడియం రామచంద్రయ్య ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరా మర్శించి, మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భువనగిరి పార్లమెంట్ నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, గుంటి సతీష్, ఉన్నారు.

# కంకరతో తేలిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి, ప్రమాదాలు అరికట్టాలి

**మాటూరు గ్రామం నుండి వర్టూరు గ్రామం వరకు అతి ప్రమాదకరం**

**కొల్లూరి ఆంజనేయులు సిపియం పార్టీ మోటకొండూరు మండల కార్యదర్శి డిమాండ్**

**మోటకొండూరు,మార్చి 23(వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండల పరిధిలోని మాటూరు గ్రామం నుండి వర్టూరు గ్రామం వరకు అతి ప్రమాదకరంగా గుంతల మయంగా మారిన కంకరతో తేలిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి బీటి రోడ్డు పోయాలని సిపిఎం పార్టీ మాటూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.అనంతరం నిర్వహించిన సీపీఎం గ్రామశాఖ సమావేశంలో మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు మాట్లాడుతూ రోజువారిగా గ్రామస్తులు ప్రజలు రైతులు అనేకమంది వ్యాపార నిమిత్తం అటు మండల కేంద్రానికి అవసరం నిమిత్తం వివిధ గ్రామాలకు రోడ్డు వెంట పోతుంటారని గుంతల మయంగా మారి కంకర తేలడంతో అనేక ప్రమాదాలు జరిగినాయని కొంతమంది మరణించారని, కాళ్లు చేతులు విరిగి వికలాంగులుగా మారారని బీటీ రోడ్డు ఏర్పాటు చేసి ప్రమాదాలు అరికట్టాలని




ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్నాఆరు గ్యారెంటీలలో 418 రకాల హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని చెప్పిందని ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఇప్పటికీ దరఖాస్తులు చేసుకున్న వారి సమస్యలు ఏమి కూడా పరిష్కారం చేయలేదని ఉచిత బస్సు సౌకర్యం పూర్తిగా అమలు చేస్తూ మిగతా గ్యారెంటీ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలి .గ్రామాలలో పెన్షన్ మంజూరు కాక దాదాపు రెండు సంవత్సరాలు అయిందని అర్హత కలిగినపేద ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని ఇల్లు లేని పేద ప్రజలంతా గత పది సంవత్సరాలుగా ఎదురు చూసి అర్ధాకలితో అలమటిస్తూ ఆశలకి పరిమితమైనరని వెంటనే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు అందించాలని, రేషన్ కార్డు లేని లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలనిగ్రామాల్లో సర్పంచ్ ప్రజా ప్రతినిధులు లేకఅభివృద్ధి కొంటూ పడిందని తక్షణమే ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి గ్రామంలో అభివృద్ధికి తోడ్పడాలన్నారు .మహాలక్ష్మి పథకం పేరిట మహిళలకు ఇస్తానని చెప్పిన 2500 రూపాయలు ప్రతినెల అకౌంట్లో వేయాలని రాష్ట్రంలో ఉన్న మహిళలంతా ఎదురు చూస్తున్నారని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి బైరపాక సర్వయ్య ,సహాయ కార్యదర్శి బైరపాక ఇస్తారి,మాటూరి బాలరాజు, బొలికొండ మాతయ్య, జనగాం యాదయ్య, దడిగె రాములు, బైరపాక కార్తీక్, వాకిటి శ్రీనివాస్ రెడ్డి ,ఉప్పలయ్య ,బోలికొండ సత్తయ్య,ఏర్పుల నరసింహయ్య ,ఎరుకలి భద్రమ్మ,చంద పెల్లి జంగాలు, బైరపాక ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శామీర్పేట చెరువును రిజర్వాయర్ చేయాలి..

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు**

**బొమ్మలరామారం, 23 మార్చి (వార్తా వేదిక సూర్య):** మేడ్చల్ జిల్లాలోని షామీర్పేట్ చెరువు ను రిజర్వాయర్ గా మార్చి బొమ్మలరామారం మండలానికి తాగు, సాగునీరును అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొలగౌని వెంకటేష్ గౌడ్లు డిమాండ్ చేశారు.

ఆదివారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాధారిత శామీర్పేట చెరువును వెడల్పు చేసి, కాలువను వెడల్పు ,లోతుగా చేస్తే రైతులకు సాగునీరు అందించేందుకు సులువు అవుతుంది అన్నారు. శామీర్పేట వాగును పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న



,పెద్ద నీటి కాలువల నిర్మాణం చేపడతామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న రైతులకు శాశ్వతమైన సాగునీరును అందించే చెరువుల కాలువలు అభివృద్ధి చేయడం కోసం బడ్జెట్ సమావేశంలో బడ్జెట్ కేటాయించకపోవడం శోచనీయమన్నారు. పరిశ్రమల మీద ఉన్న ప్రేమ రైతుల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. శామీర్పేట చెరువు సుమారు 0.6 టిఎంసిలు ఉన్న చెరువును అభివృద్ధి చేస్తే ఈ చెరువు ద్వారా మూడు వేలకు పైగా ఎకరాల సాగునీరు అందుతుందన్నారు. మండలం గుండా ప్రవహిస్తున్న షామీర్పేట వాగు మండలంలోని 20 గ్రామాల ప్రజలు ఈ వాగు ద్వారానే వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. శామీర్పేట వాగు ప్రక్షాళనకు కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, బి ఎస్ పి మండల అధ్యక్షుడు బిక్షపతి, సిపిఐ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, ఎస్టీ సంఘం మండల అధ్యక్షుడు నాగరాజు, జి ఎం పి ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం, జిపి వర్కర్స్ అండ్ యూనియన్ నాయకులు లక్ష్మీకాంత్, గ్రామీణ పేదల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి ,సత్యనారాయణ, పున్నమ్మ ,నరసింహ, నవీన్ గౌడ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ఆత్మకూర్ యమ్ మర్చి 24 (వార్త వేదిక సూర్య):** ఈరోజు ఆత్మకూరు,పల్లెర్ల గ్రామాల్లో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ బడ్జెట్లో రజక వృత్తిదారులకు 1000 కోట్లు కేటాయించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం రజక సంక్షేమం కోసం రూ.25000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిందని ,దాంట్లో కేవలం 183 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందని అందులో అత్యధికంగా విద్యుత్ బకాయిలు మాత్రమే చెల్లించారని అన్నారు. సంక్షేమ రంగాలకు, మోడ్రన్ ధోబి గాట్లు ఏర్పాట్లకు ,సంక్షేమ వ్యక్తిగత రుణాల కోసం వీటన్ని అవసరాల కోసం 2025 -26 సంవత్సర బడ్జెట్లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ.1000 కోట్లు అవసరం ఉండగా కేవలం రూ.200 కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేసిందని ఉచిత విద్యుత్ పథకానికి రూ. 150 కోట్లు సంక్షేమం మరియు మోడ్రన్ దోబి ఘాట్ల నిర్మాణానికి కేవలం 50 కోట్లు ఏర్పాటు చేశారన్నారు. ఇవి ఏమాత్రం సరిపోవని బడ్జెట్లో సవరించి అసెంబ్లీలో ఆమోదం తెలుపవలసిందిగా వారు రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు అదేవిధంగా రజక ఫెడరేషన్కు పాలకవర్గాన్ని నియమించాలని అన్నారు.




ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో రజకులకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అన్నిటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 102 ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రులు, కాలేజీలు,పోలీస్ బెటాలియన్లు, వివిధ దేవస్థానాల్లోని వృత్తిని కాంట్రాక్టర్లకు కాకుండా రజక సొసైటీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అత్యంత వెనుకబాటులో ఉన్న సేవావృత్తులైన ఇల్లు లేనటువంటి రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు .ఇస్త్రీ షాపులకు ఉచిత కరెంటు మీటర్ సప్లైను ఏదా విధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

50 సంవత్సరాలు పైబడిన వృత్తిదారు లందరికీ పెన్షన్ ఇవ్వాలని, ప్రమాద బీమా వర్తింపజేయాలని, రక్షణ చట్టం తేవాలని వృత్తి చేసుకుంటూ చనిపోయిన వృత్తిదారులందరికీ 10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని ,దానికి చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాని రజక వృత్తిదారుల సంఘం స్వాగతిస్తుందన్నారు.

ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు ఎలిమినేటి నగేష్ జిల్లా కమిటీ సభ్యులు ఎలిమినేటి మురళీకృష్ణ, పైళ్ల ప్రశాంత్, వెలిమె కన్నె సత్యనారాయణ, ఎలిమినేటి వెంకటేష్, పోతుగంటి ఉప్పలయ్య, వెలిమె కన్య ప్రశాంత్, ఎలిబినేటి శ్రీను, పైళ్ళ రాములు, సురేష్,పోతుగంటి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాటమే భగత్ సింగ్‌కు ఘన నివాళి : సిపిఎం

**వలిగొండ, మార్చి 23 (వార్తా వేదిక సూర్య):** సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాడటమే భగత్ సింగ్ మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం వారు మాట్లాడుతూ వందేళ్ల క్రితం బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా బ్రిటిషర్ల దోపిడీ,పీడనల నుండి విముక్తి కావాలని 23 సంవత్సరాల అతి చిన్న వయసులో వారిని ఎదిరించి భారతదేశ ప్రజల హృదయాల్లో



స్వాతంత్ర్యకాంక్షను రగిలించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని అయన స్నేహితులు రాజ్ గురు,సుఖ్దేవ్ లు అని వారి స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి నేడు వెర్రిపుంతలు తొక్కుతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నేడు దేశంలో కొనసాగుతున్న అసమానతలకు, సామ్రాజ్యవాదానికి మతోన్మాదానికి, పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా పోరాడే అనేకమంది భగత్ సింగ్ లు నేడు అవసరం ఉందని వారి స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాల్లో యువకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లోడే మల్లేశం,దయ్యాల సత్య రాములు, కందగట్ల సాయిరెడ్డి, వేముల నాగరాజు, కల్కూరి రామచంద్రు,వేముల ప్రవీణ్, గ్రామ ప్రజలు కందడి భూపాల్ రెడ్డి, చిన్నం అంజయ్య,గుణగంటి గౌరిష్,కల్కూరి పాపయ్య, సిరికొండ యాదయ్య, కందడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూరు,మార్చి 23(వార్త వేదిక సూర్య):** బ్రిటిష్ పరిపాలనలో వారి చేస్తున్న అరాచకాలను వ వ్యతిరేకిస్తూ భారత స్వాతంత్రం కోసం నిరంతరం శ్రమించిన భరతమాత బిడ్డ భగత్ సీంగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సి.పి.ఎం.జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. ఆదివారం నాడు మోత్కూరులో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి




సి.పి.ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ భారతదేశంలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మేధావులలో ఒకరైన భగత్ సింగ్ దేశం నుంచి కోల్పోవడం అంతంత్య బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాజకీయ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, సి.పి.ఎం గుండాల ఆత్మకూర్ (ఎం) మండల కార్యదర్శులు వేముల బిక్షం, పోతరబోయిన సత్యనారాయణ, పట్టణ నాయకులు మెతుకు అంజయ్య, లోడే యాదమ్మ, గుండు లక్ష్మీ, నిమ్మల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహేశ్వరి పద్య కావ్యం పుస్తకావిష్కరణ

**భూదాన్ పోచంపల్లి, మార్చి 23(వార్త వేదిక సూర్య):** మండలంలోని గౌస్ కొండ గ్రామంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ప్రముఖ కవి డాక్టర్ పాండాల



మహేశ్వర్ రూపొందించిన శ్రీ మహేశ్వరి పద్య కావ్యం పుస్తకాని భారత జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు సమాజాన్ని చైతన్యం కోసం తమ రచనలు కొనసాగించాలని అన్నారు. తెలుగు భాషాభివృద్ధి కోసం పాండాల మహేశ్వర్ కృషి చేస్తున్నారని ఆయన చేసిన సేవలను కొనియాడారు.

తెలుగు భాషాభివృద్ధి కోసం కవులు రచయితలు భాగస్వా ములు కావాలని అన్నారు. అనంతరం ప్రముఖ కవి, అధ్యాపకులు డాక్టర్ పాండాల మహేశ్వర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ పెసరు లింగారెడ్డి , జాతీయ సాహిత్య పరిషత్ కన్వీనర్ డాక్టర్ తూర్పు మల్లారెడ్డి, ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఫో రెడ్డి రంగయ్య, తెలంగాణ జానపద కళల అధ్యక్షులు బండి రాజుల శంకర్ , తెలుగు లెక్చరర్ రావిరాల స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నాంపల్లి రవీందర్ రెడ్డి , కవులు రచయితలు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భూదాన్ పోచంపల్లి,మార్చి 23(వార్త వేదిక సూర్య):** మండలంలోని భీమనపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో 2000–01 ఐదో తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులకు నమస్కరించి శాలు వాతో ఘనంగా సత్కరించి మే మంటూ అందజేశారు. బాల్యమిత్రులు ఒకరినొకరు




కలుసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటూ చిన్ననాటి బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ జ్యోతి, మురార్ రెడ్డి, ఉషారాణి, యాదిరెడ్డి, ఝాన్సీ, విద్యార్థులు సిలువేరు శేఖర్, వరలక్ష్మి, జ్యోతి, సంతోష, విజయ, అనిత, శివ, రవి, మల్లేష్, కనకేశ్వర్,రఘు, సైదమ్మ, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను కలిసిన మాల మహానాడు నాయకులు

**వలిగొండ, మార్చి 23(వార్త వేదిక సూర్య):** ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాలమహా నాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**వలిగొండ, మార్చి 23 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించడంతో గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలు జరగడంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందున గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కెసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్, మాజీ ఎంపీటీసీ ఆకుల లలిత మల్లేశం, నాయకులు ఏనుగుల నర్సింహా, బొద్ర బోయిన నర్సింహులు, వేల్పుల అంజయ్య,బొద్రబోయిన చక్రం,గూడేల్లి సత్తయ్య, గుండు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

**బొమ్మలరామారం, మార్చి 23(వార్త వేదిక సూర్య):** మాదిగ జాతి ఎస్సీ వర్గీకరణ కోసం అహర్నిశలు శ్రమించిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా సంఘాల నాయకుడు మైలారం జంగయ్య మాట్లాడుతూ.. గత 30సంంరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి మందకృష్ణ



మాదిగ అన్నారు. ఉద్యమంలో అనేక అవమానాలు, ఆటుపోట్లు ఎదుర్కొని మాదిగ జాతి కోసం పరితపించి ఎన్నో ప్రభుత్వాలు, పాలకులను ఎదిరించి ఒప్పించి మెప్పించిన నాయకుడు అన్నారు. చివరికి సాక్షాత్తు భారత ప్రధానిని జాతి సమావేశానికి రప్పించిన ధీశాలి, ఆఖరి మజిలీలో వర్గీకరణ ఫలితాలను ముద్దాడి యావత్ జాతికి అందించిన ఘనత పద్మశ్రీ మందక్రిష్ణ మాదిగ కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వెంకటేష్ ,రామస్వామి, గణేష్ తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 23-03-2025, ఆదివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 49,28,666/-**

**శ్రీ స్వామి వారికి 2064 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 1,03,200/- |
| ప్రధాన బుకింగ్ | - | 2,55,650/- |
| కైంకర్యములు | - | 1,200/- |
| సుప్రభాతం. | - | 19,100/- |
| బ్రేక్ దర్శనం. | - | 3,78,900/- |
| వ్రతాలు | - | 1,58,400/- |
| వాహన పూజలు | - | 20,200/- |
| VIP దర్శనం | - | 8,10,000/- |
| ప్రచారశాఖ | - | 25,750/- |
| పాతగుట్ట | - | 44,400/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 7,04,500/- |
| యాదఋషి నిలయం | - | 1,92,054/- |
| సువర్ణ పుష్పార్చన | - | 96,096/- |
| శివాలయం | - | 11,300/- |
| శాశ్వత పూజలు. | - | 10,000/- |
| పుష్కరిణి | - | 1,450/- |
| ప్రసాదవిక్రయం | - | 19,04,650/- |
| లాకర్స్ | - | 400/- |
| అన్నదానం | - | 60,838/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 1,12,572/- |
| ఇతరములు | - | 18,006/- |











## నాగరిగారి ప్రీతమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోత్కూరు నాయకులు

**మోత్కూరు, మార్చి 23( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మోత్కూరు మండల కాంగ్రెస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.సి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు జినుకల కనకయ్య, బుసి పాక రమేష్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు మెంట నగేష్, నాయకులు బుసపాక నరేష్, జంగసురేష్, రావుల రవి, ఏనముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**బొమ్మలరామారం,మార్చి 23( వార్తా వేదిక సూర్య):** భగత్ సింగ్ ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగత్ సింగ్ ఆశయాలు నెరవేర్చేందుకు యువత కృషి చేయాలన్నారు. దోపిడి , అనిచివేత, కులమతములు లేని సమాజ స్థాపనకై పోరాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు మల్లేష్ ,లవడియా బుజ్జి , ప్రజా సంఘాల నాయకులు మైలారం జంగయ్య ,లవడియా చిన్న ,బుజ్జి ,తేజావత్ వార్త నాయక్, కైరం కొండ ఆనంద్, రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**ఆత్మకూరు ఎం, మార్చి 23(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రం లోని ఇందిరా నగర్ కాలనీ వాసులు రాగటి ఆదినారాయణ గౌడ్ డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తూ అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో



బాధపడుతుండగా మృతుడు ఆదినారాయణగౌడ్ తో పదో తరగతి చదివిన స్నేహితులు 2000-2001 బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు వారు 70,000 రూ.లు ఆర్థిక సహాయాన్ని అందచేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు, ఈ కార్యక్రమంలో చెరుకు వెంకటేశ్వర్లుగౌడ్,రాగటి సత్యనారాయణగౌడ్, యేలగంధుల శ్రీనివాస్, ఎద్దు మచ్చగిరి, యాస రవి, మురారిశెట్టి వేంకటేశ్వర్లు, పొన్నబోయిన మహేష్, కుర్రేముల ప్రసాద్, బూడిద రాజు, మేకపోతుల స్వామి,లోడి మల్లికార్జున్, బబ్బురి నాగరాజు, మహేశ్వరం అనంద్, వెల్మకన్నె ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ బస్తి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

### - మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్

**మేడ్చల్, మార్చి 23(వార్త వేదిక సూర్య):** ఐడిపియల్ ఇందిరానగర్‌లో నీ బస్తీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సమస్య,ఇండ్ల పట్టాల సమస్యలు పరిష్కరించాలని బస్తీ అధ్యక్షుడు గిరి సాగర్,



అంబేత్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పుట్టాపాగా మదు అన్నారు . మేడ్చల్ జిల్లా కూకట్ పల్లి మండలం ఐడిపియల్ ఇందిర నగర్ కి మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వచ్చిన సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యలు తీర్చాలని కోరుతూ వారికి వినతిపత్రాన్ని అందజేశారు. దానికి ఆయన అనుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు . కాలనీలో ఉన్న రోడ్లు విద్యుత్ డ్రైనేజీ సమస్యతో పాటు ఇండ్ల పట్టాలు కూడా ఇప్పించడానికి తన వంతు గురిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు. కాలనీ వాసులు తదితరులు ఉన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారినే గెలిపించండి

### ఎం.డి.జాహంగీర్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి

**మోత్కూరు: మార్చి 23 (వార్త వేదిక సూర్య):** ప్రతి నిత్యం ప్రజల మధ్యన ఉంటూ,ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారినే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు (సి.పి.ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ పిలుపు నిచ్చారు. శనివారం రాత్రి ప్రజా చైతన్య కళ యాత్ర మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామ ప్రధాన కూడలిలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి కురిమేటి యాదయ్య అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎం.డి. జాహంగీర్ మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయాలు డబ్బుల దాహమై ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ, స్వార్ధ ప్రయోజనాల కోసం ఎన్నికలప్పుడు అమలు కానీ హామీలుఇచ్చి, గెలిచిన తర్వాత హామీలు అమలు చేయడంలో ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలం అవుతున్నారని విమర్శించారు




పేద వర్గాల ప్రజా సమస్యలపై భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు (సి.పి.ఎం) పార్టీ నిరంతరం ఉద్యమాలు నిర్వహి స్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు డబ్బు ప్రలోభాలకు గురిచేవారికి బుద్ధి చెప్పి, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యల కోసం పనిచేసే వారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, గౌడ్ ,జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,, మద్దెపురం రాజు,, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కూమార్, డి.వై.ఎఫ్.ఐ.జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంక టేష్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు అవారు గోవర్ధన్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,,రజక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, మెతుకు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి అవకాశాలకై ఉద్యమించాలి : ఏఐవైఎఫ్

**వలిగొండ మార్చి 23 (వార్తా వేదిక సూర్య):** యువత ఉపాధి అవకాశాలకై ఉద్యమించాలని ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించి ఆయన మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాలు లేక చెడు వ్యసనాల బారిన పడుతూ మద్యం, డ్రగ్స్, బెట్టింగ్ లకు పాల్పడుతూ తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారంటీ యాక్ట్ ను పార్లమెంట్లో చట్టం చేసి యువతకు ఉపాధి మార్గాలు చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, కనకబోయిన ఆంజనేయులు, సూదగాని మత్స్యగిరి, నలబాల సోమేశ్, నవీన్, పూదూరి నరేష్, బైకాని మల్లేష్, దుంప సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**మోటకొండూరు, మార్చి 23( వార్తా వేదిక సూర్య):** మోటకొండూర్ మండల కేంద్రంలో విప్లవ యోధుడు భగత్ సింగ్ రాజ్ గురు సుక్ దేవ్ 94వ వర్ధంతి సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం మండల ఏఐవైఎఫ్ అధ్యక్షుడు బీరకాయల మధు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు అనంతరం మాట్లాడుతూ భగత్ సింగ్ భారత దేశ స్వాతంత్ర సాధనకు ఎందరో మహానీయులు మహానుభావులు తమ జీవితాలను త్యాగాలు చేశారు.

బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఒక్కటి వేళ్ళతో పెక్కిలించడానికి ప్రాణాలు సైతం ప్రాణంగా పెట్టి వీరిలో ఇప్పటికీ గుర్తుండిపోయేలా మహానుభావులు షాహిద్ భగత్ సింగ్ ఆయన పేరు వింటే వీటిలోనే భారతీయ యువత రక్త ఉద్రేకంతో గౌరవంతో ఉప్పొంగిందని ఆయన ఆశయాలను ఆలోచనలను ఆవేశం ఎంతోమంది యువకులకు స్ఫూర్తిని ఇస్తూనే ఉంటుంది అనే విప్లవ కారునిగా స్వాతంత్ర సమరయోధునిక చరిత్రలో నిలిచిపోయిన వీరుడు ధీరుడు భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న ప్రస్తుతం పాకిస్తాన్లో ఉన్న లయల్ జిల్లాలోని బంగా సమీపంలో కత్కార్ కలాం గ్రామంలో సర్కార్ కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు జన్మించారు 13 ఏళ్ల



వయసులోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణ ఉద్యమానికి భగత్ సింగ్ ప్రభావితుడయ్యాడు ఆ సమయంలోనే బ్రిటిష్ ప్రభుత్వానికి ఎదురు తిరిగిన విదేశీ వస్తు బహిష్కరణలో పాల్గొని బ్రిటిష్ నుండి దిగుమతి అవుతున్న వస్తువులను తగలబెట్టడం ద్వారా గాంధీజీ సిద్ధాంతాలకు అనుసరించాడు అయితే ఉత్తరప్రదేశ్లో చౌరి చౌరా గ్రామస్తులపై బ్రిటిష్ పోలీసులు జరిగిన కాల్పుల్లో అనేకమంది నిరాయుదులైన రైతులు ప్రాణాలు కోల్పోయారు విప్లవకారులను భగత్ సింగ్ లాంటి వారిని అణిచివేయడానికి ఒక కొత్త చట్టాన్ని ముఖ్య ఉద్దేశంతో ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర శాసనసభ పై బాంబులు వేయాలని సామ్యవాద గణతంత్ర యువజన సంఘం వ్యూహ రచన చేసింది విప్లవకారుడు దత్ 8 ఏప్రిల్ 1929 న శాసనసభ పై బాంబులు విసిరి ఇంకిలాల్ జిందాబాద్ విప్లవం వర్ధిల్లాలి గుంతెత్తి నినాదాలు ఇచ్చుకుంటూ బాంబులు వేశారు విశ్వ మానవ సౌభ్రతత్వం కోసం మనుషులంతా ఒకటే అనే భావన కోసం నిలబడినవాడు భగత్ సింగ్ వాస్తవానికి భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవులను ఉరి తీయాల్సింది మార్చి 24న 1931 కానీ ఒకరోజు ముందే అది కూడా సాంప్రదాయానికి భిన్నంగా సూర్యాస్తమయం తర్వాత లాహోర్ సెంట్రల్ జైల్లో ఉరి తీశారు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు బీరకాయల మధు వట్టి పాముల సునీలు గడ్డం శీను ఏత్తరి యాదగిరి మరి కుక్కల మహేష్ కొల్లూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## బడ్జెట్‌లో చేతి వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్లు కేటాయించాలి

### చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బోలగాజయరాములు గౌడ్

**మోత్కూరు,మార్చి 23( వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో చేతి వృత్తుల సంక్షేమానికి నామమాత్రపు నిధులు కేటాయించడం పట్ల చేతివృత్తుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిర్లక్ష్యానికి నిదర్శనమని చేతి వృత్తి దారులసమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు గౌడ్ అన్నారు. ఆదివారం నాడు మోత్కూరులోని విశ్రాంతి భవనంలో చేతి వృత్తుల దారుల జిల్లా కమిటీ సమావేశం చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల మంది చేతివృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆ”యా కులవృత్తులు ఉపాధి లేక అర్ధకాకలితో అలమట్టిస్తున్నారని , వారికి స్వయం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో వృత్తులు,కులాల ప్రాతిపదికన 20 సహకార సంస్థలు కల్లుగీత, రజక, నాయిబ్రాహ్మణ,వడ్డెర,మేదర ,విశ్వబ్రాహ్మణ ,కుమ్మరి, ఉప్పర కృష్ణబలిజ ,వాల్మీకిబోయ ,బట్రాజ ,పెరికముదిరాజ్, యాదవ, మున్నూరుకాపు, పద్మశాలి ,మేర ,గంగపుత్ర, లింగాయత్ ,ఈ.బీసీ సహకార సంస్థలు ఉన్నాయన్నారు. ఆ”యా కులాలకు రాష్ట్ర బడ్జెట్ 3,04,965 కోట్లలో..లలో కల్లుగీత సహకార సంస్థ కు 68 కోట్లు, మిగతా 19 సహకార సంస్థలకు 50 కోట్ల చొప్పున కేవలం 1018 కోట్లు,కేటాయించిదన్నారు. అదే విధంగా ఎం.బి.సి. కార్పొరేషన్ కు 400 కోట్లు మాత్రమే కేటాయించారని.. ఈ నామ మాత్రపు బడ్జెట్




కేటాయింపులు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని విమర్శిం చారు. 2024-25 సంవత్సరం బడ్జెట్ లో కేటాయించిన నిధులు కూడా ఏమాత్రం ఖర్చు చేయలేదన్నారు. ఈ బడ్జెట్ లో 25 వేల కోట్ల కేటాయించి వృత్తి దారుల సంక్షేమానికి ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . తెలంగాణ రాష్ట్రంలో ప్రదానంగా ఉపాధి లేక చేనేత, స్వర్ణకారులు ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురవుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. లిక్కర్ శీతల పానీయాల దాటికి కల్లుగీత వృత్తి మరింతగా దెబ్బతింటున్నదని, రజక, క్షౌర లాంటి సేవా వృత్తులు యాంత్రీకరణ వల్ల ఆదాయం కోల్పోతున్నారని జయరాములు ఆందోళన వ్యక్తం చేశారు..రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తి చేసేవారి ఉపాది భద్రతకు, సామాజిక రక్షణకు, చిత్తశుద్ధితో పనిచేయాలని, కుల వృత్తి సంక్షేమానికి బడ్జెట్ లో తగిన నిదులు కేటాయించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా నాయకులు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్య దర్శి మద్దెపురం రాజు. రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్., క్షౌర వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ వేముల బిక్షం., మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పోతర బోయిన సత్యనారాయణ. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తిని బిక్షం,. మహిళా నాయకురాలు రాచకొండ రాము లమ్మ. గుండు లక్ష్మి. రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు మెతుకు అంజయ్య. కురిమేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**రామన్నపేట, మార్చి 23(వార్తా వేదిక సూర్య):** ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల సమగ్రాభివృద్ధి-ప్రజా సమస్యల పరిష్కారంకై మండల వ్యాప్తంగా ఆరు రోజుల పాటు చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభ సభ కొమ్మాయిగూడెంలో జరిగింది. ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జాన్ వేస్లీ మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలు లేక ప్రజా వ్యవస్థ అస్థవ్యస్తంగా మారిందని అన్నారు. ఎన్నికలు జరపకపోవడంతో గ్రామాలకు నిధులు రాక అభివృద్ధి కుంటు పడిందాన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ఒకే ఆర్థిక విధానాలను అనుసరిస్తున్నాయన్నారు. ఇటీవల పెట్టిన కేంద్ర,రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వ పథకాలకు నిధులు కేటాయించకుండా ఎలా అమలు చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలిచ్చింది కానీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. రామన్నపేట ప్రాంతంలో రైతులను నమ్మించి వందలాది ఎకరాలను కొనుగోలు చేసి ప్రజల ప్రాణాలు తీసే కాలుష్య పరిశ్రమ ఏర్పాటు చేస్తామంటే సిపిఎం ఊరుకోదని అన్నారు. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలకు పెంచి మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ మండలంలో అనేక గ్రామాలకు రోడ్ల సౌకర్యం, బస్సు సౌకర్యం లేకపోవడం విచారకరం అన్నారు. దశబ్దాలు గడుస్తున్నా ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువలను పూర్తి చేసి నీరు అందివ్వక పోవడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనం అన్నారు.



కాంట్రాక్టర్లకు వర ప్రదాయనిగా మారింది తప్ప పూర్తి కావడం లేదన్నారు గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు.

### ప్రజా సమస్యలు పరిష్కరిచేదాకా పోరాటం ఆగదు

మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించే దాకా సిపిఎం పోరాటం ఆగదని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలని అధ్యయనం చేసి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడడమే ప్రజా చైతన్య పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. రామన్నపేట గతంలో నియోజకవర్గ కేంద్రంగా, తాలూకాగా విలసిల్లి ఇప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందన్నారు. ప్రస్తుతం జరగబోయే నియోజక వర్గాల పునర్విభజనలో రామన్నపేటను మళ్ళీ నియోజకవర్గంగా పునః రుద్ధరించాలి అన్నారు. తరలిపోతున్న ప్రభుత్వ కార్యాల యాలను కాపాడాలన్నారు. పజా సమస్యలపై జరిగే పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని అన్నారు.

అంబుజా సిమెంట్ ప్రతిపాధిత స్థలం గేటు ముందు రాష్ట్ర




కార్యదర్శి జాన్ వేస్లీ, పాదయాత్ర బృందంతో కలసి నిరసన తెలిపారు. రామన్నపేట మండల కేంద్రంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బూర్గు కృష్ణా రెడ్డి, పాదయాత్ర బృందం సభ్యులు జిల్లా జల్లెల పెంటయ్య,బొడ్డుపల్లి వెంకటేశం,బోయిని ఆనంద్,కందుల హనుమంతు,గన్నేబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, గొరిగే సోములు,బోడిగే రజిత, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, జిల్లా కమిటీ వనం ఉపేందర్, బల్గురు అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి, కల్లూరి నగేష్,మాజీ వైస్ యం పిపి నాగటి ఉపేందర్, శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, పులి బిక్షం, మునికుంట్ల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**దేవరకొండ, మార్చి 23(వార్త వేదిక సూర్య):** పీఏపల్లి మండలంలోని ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి పురస్కరించుకొని ఆదివారంనాడు పీఏ పల్లి మండల కేంద్రంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య మాట్లాడుతు భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని వారి ఆశయ సాధన సాధించేవరకు మనం ముందుండాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ధర్మపురం దేవయ్య ఆర్ సత్యనారాయణ చారి ఆర్ పెంకులు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## మైసిగండి మైసమ్మ తల్లిని దర్శించుకున్న

# రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, మార్చి 23(వార్త వేదిక సూర్య):** మైసిగండి మైసమ్మ తల్లిని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దర్శించుకున్నారు.ఆదివారం మైసమ్మ తల్లి దేవాలయంలో మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైసమ్మ తల్లి అనుగ్రహం ప్రతి ఒక్కరు




పొందాలి అయన అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, నల్ల రఘుమా రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# గొప్ప మనస్సు చాటుకున్న లిటిల్ సోల్జర్స్ టీం

**నల్లగొండ టౌన్, మార్చి 23(వార్త వేదిక సూర్య):** నల్గొండ లోని వెంకటరమణ కాలనీకి చెందిన గుత్తేటి నరేష్,రజిత వారి పాప శ్రీనైనిక (17 నెలలు) ఫైఫర్ సిండ్రోమ్ తో వోకల్ కార్డ్స్ అనేవి పనిచేయకపోవడం వలన శ్వాస తీసుకోవడంలో చాలా ఇబ్బంది పడుతుంది. త్రోట్ సర్జరీకి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని, ఆదివారం నకిరేకల్ కి



చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు వారి ఇంటికి వెళ్లి 18,200 అందించి గొప్ప మనస్సు చాటుకున్నారు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. మేము 285 మంది ఒక వాట్సాప్ గ్రూప్ గా ఏర్పడి అందరం ప్రతి నెల 200 రూ. జమ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలా ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, గుండు విక్రమ్, అనిల్, నాని, సైదులు, లింగయ్య పాల్గొన్నారు. సహాయం అందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కు ఆ కుటుంబం ధన్యవాదాలు తెలిపింది.

# ఘనంగా టీపీసీసీ ఎస్సీ సెల్ మరియు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారి ప్రీతం జన్మదిన వేడుకలు

**నల్లగొండ టౌన్, మార్చి 23(వార్త వేదిక సూర్య):** టీపీసీసీ ఎస్సీ సెల్ మరియు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారి ప్రీతం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో నార్కెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు చింత విజయకుమార్ నల్లగొండ జిల్లా యం ఆర్ పి ఎస్ ఉపాధ్యక్షులు చింత శివ శంకర్, తొండల్ వాయి అధ్యక్షులు చింతపాల్,పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సైదులు ,కట్టంగూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దపాటి యాదగి,రి చింత సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శం

**నల్లగొండ టౌన్, మార్చి 23(వార్త వేదిక సూర్య):** భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్‌ల స్ఫూర్తితో నేటి యువత సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, పిలుపునిచ్చారు.

ఆదివారం భగత్ సింగ్ 94 వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం నుండి పెద గడియారం వరకు కాగడాల ర్యాలీ నిర్వహించి పెదగడియారం సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాటి తరానికే కాదు నేటి యువతకు భగత్ సింగ్ ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని, ప్రాణ త్యాగం చేసిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల మరణం స్వాతంత్ర పోరాట కాంక్ష మరింత బలపడిందని అన్నారు స్వాతంత్రం కోసం పోరాడిన అత్యంత విప్లవకారులు విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్రం చిందించగలరని భావించిన వారిలో భగత్ సింగ్ ఒకరని కొనియాడారు. అస్పృశ్యతా దురాచారంపై తిరుగుబాటు కోసం యువకులతో కూడిన సామాజిక విప్లవ సంస్థను స్థాపించేందుకు భగత్ సింగ్ ప్రయత్నించారు. ఒక్క అంబేద్కర్ ను మినహాయిస్తే, భగత్ సింగ్ అర్థం చేసుకున్నట్లుగా కుల సమస్యను ఏ సంస్కర్త కూడా అర్థం చేసుకోలేదు.మన దైనందిన జీవితంలో ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాడు భగత్ సింగ్. స్వాతంత్ర్య పోరాటంలో వీర మరణం పొందిన యోధులలో ఆయన ప్రథముడు. భగత్ సింగ్ పోరాటం స్వాతంత్ర్యోద్యమ స్వరూప స్వభావాలను నిర్దేశించడమే కాకుండా లౌకిక, జాతీయవాదాలకు నిర్దిష్టమైన నిర్వచనాలను నిర్దేశించింది. కమ్యూనిస్టులు అప్పటికి దేశంలో బలబడలేదు. కాంగ్రెస్ దాని నాయకులు రాజీ రాజకీయాలు చేస్తున్నారు. అలాంటి సమయంలో పూర్తి స్వాతంత్ర్యం కోసం ఆయన ఒక కార్యక్రమాన్ని రూపొందించారు. సామ్రాజ్యవాదులను దేశం నుంచి వెళ్ల గొట్టడం, బూర్జువా, భూస్వామ్య శక్తుల నుంచి దేశ ప్రజలను విముక్తం చేయడం స్వాతంత్ర్యోద్యమ లక్ష్యం అని చెప్పారు. దాని కోసం విప్లవాన్ని కోరుకున్నారు. వారి దృష్టిలో విప్లవం అంటే 'ప్రజల ద్వారా ప్రజల కోసం రాజకీయ అధికారాన్ని సాధించడమే...' ప్రజలను సంఘటిత పరచడం, సిద్ధాంతాలకు సాన పట్టడం




ద్వారానే అది సాధ్యమవుతుందని భగత్ సింగ్ కు బాగా తెలుసు. 'బాంబులు, పిస్తోల్ ద్వారా విప్లవాన్ని తీసుకు రాలేమనే' విషయం కూడ తెలుసు. ఒక రకంగా చెప్పాలంటే విప్లవం, శ్రామిక రాజ్యం, సమానత్వ సిద్ధాంతాల మీద ఆధార పడిన సామ్యవాద వ్యవస్థను స్థాపించే కార్యక్రమాన్ని భారత దేశ ప్రజలకు పరిచయం చేసిన గొప్ప యువ మేధావి భగత్ సింగ్. అట్లాగే మతం, మత తత్త్వం, దళితుల స్థితిగతుల గురించి వారి విశ్లేషణలు కూడ నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరం. దళితుల దయనీయ పరిస్థితులకు హిందూ మతమే కారణం అని చెప్పారు. దయానంద్, మాలవీయ వంటి సంస్కర్తలు ఉద్యమాలు నడిపినప్పటికీ అస్పృశ్యతను దూరం చేయలేక పోవడానికి మనువాద మనస్తత్వం నుంచి వారు బయట పడక పోవడమే ప్రధాన కారణం అని అన్నారు. బ్రాహ్మణవాద ఫ్యూడల్, బూర్జువా భూస్వామ్య శక్తుల నిర్మూలనలోనే దళిత సమస్యకు పరిష్కారముందని ఆయన భావించారు. ఈ వ్యవస్థ పై తిరుగుబాటు కోసం యువకులతో కూడిన సామాజిక విప్లవ సంస్థను స్థాపించే యత్నం చేశారు. 'సామాజిక ఉద్యమంతో విప్లవాన్ని పుట్టించండి. రాజకీయార్థిక విప్లవం కోసం నడుం బిగించండి. దేశానికి పునాదులు, నిజమైన శక్తి మీరే' అని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఇంకో 10, 15 ఏళ్లు బతికి ఉంటే దేశ స్వరూప స్వభావాలే మారిపోయేవి. 1929 ఏప్రిల్ 8న పార్లమెంటు హాల్లో తమ స్వాతంత్య కాంక్షలు తెలియడానికి బాంబు వేశామే తప్ప ఎవరిని హత్య చేయటానికి కాదంటూ ధైర్యంగా న్యాయస్థానంలోనే ఆయన ప్రకటించారు. బ్రిటిష్ ప్రభుత్వం మార్చి 23న ఉరిశిక్ష వేయడం జరిగింది దేశం కొరకు ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ రాజ్ గురు శఖ్ దేవ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగటమే నేటి యువత కర్తవమని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం నర్సిరెడ్డి పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,అద్దంకి నరసింహ , దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, పాక లింగయ్య ఊట్కూరి మధుసూదన్ రెడ్డి భూతం అరుణ పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, గుండాల నరేష్, మారగోని నగేష్, గంజి నాగరాజు, కందుల అశోక్ ,మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, శంకర్ నరేష్ కిరణ్ కార్తీక్ రాజేష్ లావణ్య సర్దార్ అలీ వెంకన్న ఆవుల గిరి, సైఫ్ ఉమా మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పేదలకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి

## ముఖ్యమంత్రికి లేఖపై సంతకాల సేకరణ

## మార్చి 24 న ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా

**నల్లగొండ టౌన్,మార్చి 23(వార్త వేదిక సూర్య):** పట్టణాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు కోసం 2025-26 బడ్జెట్లో నిధులు కేటాయించాలని పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని 11,44 వ వార్డు ఇందిరమ్మ కాలనీ ఆనంద్ నగర్ లలో బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి లేఖపై పట్టణ పేదలతో సంతకాల సేకరణ, మార్చి 24 ఆర్ డి ఓ ఆఫీస్ ముందు జరుగు ధర్నా జయప్రదం చేయాలని గ్రూప్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి



హామీ పథకం ప్రవేశపెట్టి 20 రోజులు పని వెళ్లిన భూమిలేని పేద వారికి సంవత్సరానికి 12,000 వేయడం జరుగుతుందని అన్నారు. 2013 కు పూర్వం నల్గొండ పట్టణంలో ఏడు గ్రామపంచాయతీలు విలీనం చేశారని దాని ద్వారా ఉపాధి హామీ పని కోల్పోవడం జరిగిందని మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్టణాల్లో విలీనం చేసిన గ్రామాలు మరియు వ్యవసాయ ఆధారిత శివారు ప్రాంతాల లో నివాసం ఉంటున్న భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయడానికి 2025-26 బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. 16వ తేదీ నుండి సంతకాల సేకరణ 24న ఆర్డీవో కార్యాలయం ముందు జరుగు మహాధర్నా లో పట్టణ పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, మన్యంచల్క శాఖ కార్యదర్శి సీత వెంకటయ్య, పట్టణ పేదల సంఘం నాయకులు ఫాతిమా, కృష్ణ, సైదమ్మ, సుల్తాన్ , సరస్వతి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా కేంద్రంలో షహిద్ భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

## పిడిఎస్యు-పి వై ఎల్ డిమాండ్

**నల్లగొండ టౌన్,మార్చి 23(వార్త వేదిక సూర్య):** రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, ఢిల్లీ నగర పురవీధుల్లో ఎర్రకాగితాలను ఎదజల్లుతూ.. ఇంక్విలాబ్ వర్ధిల్లాలి అనే నినాదాలతో దిక్కులుపిక్కటిల్లేలా గర్జిస్తూ, దేశ స్వాతంత్ర్యం పార్లమెంట్ లో పొగబాంబులను విసిరి, 23ఏండ్ల వయస్సులోనే చిరునవ్వుతో ఉరికొయ్యలపై ఉయ్యాల లూగిన విప్లవ యువ కిశోరాలు షహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ లని, వారి స్ఫూర్తి, పోరాట చైతన్యాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, అదేవిధంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ స్మారక విగ్రహాలను ఏర్పాటు చేయాలని పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి,పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలె పవన్ లు అన్నారు.విప్లవ యువ కిశోరాలు షహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా పిడిఎస్యు-పి వై ఎల్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశ స్వాతంత్రం కోసం, అణిచివేత, దోపిడి, దౌర్జన్యాలకు, సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రపంచ




స్థాయిలో చేగువేరా, ఫైడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదులపై పోరాడి అమరులయ్యారని, అదే కోవలో భారత ఉపఖండంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయబడినారని, భగత్ సింగ్ తన సహచరులు కలలుగన్న సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తినిస్తుందని వారు అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం కుహనా దేశభక్తిని బట్టబయలు చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో నివసిస్తున్న భారత ప్రజలపై అనుసరించే దుశ్చర్యలకు వ్యతిరేకంగా, భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల పోరాట స్ఫూర్తిని, పోరాట చైతన్యాన్ని నేటి యువత అందిపుచ్చుకోవాలని అన్నారు. యువత ప్రశ్నించకుండా వారి మెదళ్లపై సామ్రాజ్య వాద విష సంస్కృతి, మద్యం, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తుపదార్థాలను బలవంతంగా రుద్దారని అన్నారు. ఈ ప్రమాదం నుండి యువత బయటకు రావాలని అన్నారు, దేశంలో అన్నివర్గాల ప్రజలకు విద్య,వైద్యం, ఉపాది కల్పించడం కోసం పోరాటాలు నిర్వహించా లని అన్నారు.

ఈ సమావేశంలో పిడిఎస్యు-పి వై ఎల్ నాయకులు, విద్యార్థినీలు మాధవి,చైతన్య,స్వరూప,తేజస్వి,లీల, రేణుక,స్వప్న, విష్ణుప్రియ, మహేశ్వరి, భవాని, సునీత,అంజలి తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు ఐక్యతతో రాజకీయంగా ఎదగాలి

## అఖిల భారత యాదవ మహాసభ

## జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల కొండల్ యాదవ్

**నాంపల్లి, మార్చి 23(వార్త వేదిక సూర్య):** యాదవులు ఐక్యతతో ముందుకు సాగి రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అఖిలభారత యాదవ మహా జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల కొండల యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నక్క సునంద ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన యాదవ ఆత్మీయ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు రానున్న స్థానిక ఎన్నికల్లో యాదవులు ఐక్యమత్యంతో ఉండి యాదవ సోదరుల గెలుపు కోసం ప్రతి ఒక్క యాదవుడు కృషి చేయాలని ఆయన అన్నారు . దేశ జనాభా లోనే అధికంగా ఉన్న యాదవులు రాజకీయంగా వెనుకబడడానికి యాదవులు



ఐక్యమత్యంతో లేకపోవడం వలన ఇప్పటికైనా యాదవులందరూ ఐక్యమత్యంతో కలిసి రానున్న ఏ ఎన్నికలైనా యాదవులు ముందుండాలని అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి లోడంగి గోవర్ధన్ యాదవ్, రాష్ట్ర నాయకులు సోమనబోయిన సుధాకర్ యాదవ్ సమక్షంలో నూతన కమిటీ అధ్యక్షుడిగా అబ్బనబోయిన ఏడుకొండల్ యాదవ్ , గౌరవ అధ్యక్షులుగా సుదనబోయిన రమేష్ యాదవ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ,పచ్చిపాల రామానుజన్ యాదవ్ , మండల కార్యదర్శిగా పంగ ఈశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి జిల్లా అధ్యక్షుడు నియమక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త గొల్ల కొండల్ యాదవ్, బెల్లి సత్తయ్య , నర్సింహ యాదవ్, నేతల ఆంజనేయులు యాదవ్, పంగ రామ్మోహన్ యాదవ్, బట్టు జగన్ యాదవ్ అధిక సంఖ్యలో యాదవులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాము

## భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి

## భగత్ సింగ్ జయంతి వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి

## భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖ్ దేవ్ స్ఫూర్తితో అసమానతలు లేని సమాజ నిర్మాణానికై ముందుకు సాగుదాం

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు

**దేవరకొండ, మార్చి 23(వార్త వేదిక సూర్య):** ఏఐఎస్ఎఫ్ -ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని







స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ ల 94వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, ఏఐఎస్ఎఫ్ నాయకులు జూలూరి జ్యోతిబస్ ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉప్పునుంతల వెంకటయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మోగిల్లా వెంగళయ్య,రైతు సంఘం నాయకులు మారెడ్డి కృష్ణారెడ్డి,బయ్యా అంతయ్య,రామావత్ పర్మ,ఎన్ వెంకటయ్య,మహమ్మద్ నాసిమ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పల్లె కిరణ్,వి రమేష్,ఆర్ సిద్ధు,ఆర్ కిరణ్,పి శ్రీకాంత్,కె శివ,ఎస్ చరణ్,కె ప్రణేష్,ఆర్ శ్రీశాంత్,ఆర్ శివాజీ,ఎం తరుణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.






## నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంకు సన్మానం

**చౌటుప్పల్,మార్చి23, (వార్త వేదిక సూర్య):** శాసన మండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి , ఏఐటీయూసీ జాతీయ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం శాసనమండలి లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, ఉడత రామలింగం, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, రొండి నరసింహ, భాస్కర్, చివర్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సహచరునికి అండగా తోటి మిత్రులు

### రూ. 1.10 లక్షల ఆర్థిక సహాయం

**చౌటుప్పల్, మార్చి23, (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994–95 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి, సహచర మిత్రుడు గోశిక గణేష్ కుమార్ గత మూడు నెలలుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న సహచర మిత్రులు ఆదివారం కలిసి సహచర మిత్రున్ని



పరామర్శించి వైద్య ఖర్చుల కోసం తమ వంతుగా రూ. 1.10 లక్షల ఆర్థిక సహాయం చేశారు. గణేష్ కుమార్ కు తాము అండగా నిలబడతావని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తోటి సహచర మిత్రులు దేప రాజు, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, వరగంటి శ్రీనివాస్, గోశిక భాస్కర్, బడుగు రవికుమార్, కోణం శ్రీనివాస్, గట్టు వినోద్, బోయపల్లి కరుణాకర్ రెడ్డి, కొలను కృష్ణారెడ్డి, గంజి కృష్ణ, కంచర్ల వెంకట్ రెడ్డి, కంచరకుంట్ల ఉదయభాస్కర్ రెడ్డి, తడకమళ్ళ శివకుమార్, గోశిక బాలనరసింహ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మొగుదాల రమేష్ గౌడ్

**చౌటుప్పల్, మార్చి23, (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 19వ వార్డు మదీనా మస్జిద్ లో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ముస్లిం సోదరులతో ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని అదేవిధంగా అల్లాహ్ ఆశీస్సులు అందరిపై ఉండాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆయు ఆరోగ్యాలతో ఉండాలని మరియు మంత్రి పదవి రావాలని తెలంగాణ రాష్ట్రానికి సేవ చేసే అదృష్టం కల్పించాలని దువా చేసిన అనంతరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సి లర్ మొహమ్మద్ బాబా షరీఫ్, మహమ్మద్ కరీం, మహమ్మద్ రఫీ, ఎజాస్ పాషా, జానీ బాబు,ఖమ్రుద్దీన్, షారుక్, అబ్బాస్, జహీర్, జాను, ఇర్ఫాన్, అవేస్,అమెర్,ఖాజా, మరియు మస్జిద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## 9.10 వార్డుల్లో డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### సిపిఎం నాయకులు దండా అరుణ్ కుమార్

**చౌటుప్పల్, మార్చి23, (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 9. 10 వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం సీనియర్ నాయకులు దండ అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రజా సమస్యలపై పరిష్కారానికి సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా 9.10 వార్డుల్లో సమస్యలను ఇంటింటికీ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కొండూరు రోడ్డుని డబల్ రోడ్డు మద్యాంతరంగా ఆగిపోవడం జరిగింది వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు...10 వార్డులో డ్రైనేజీ తో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు కావున తక్షణమే డ్రైనేజీని నిర్మించాలని డిమాండ్ చేశారు జిల్లా పరిషత్ హై స్కూల్ కు ఎదురుగా డ్రైనేజీ నిర్మాణం చేయాలని అధికారులను కోరారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ 9వ వార్డు కార్యదర్శి గుణముని ఐలయ్య పదవ వార్డు కార్యదర్శి కందగట్ల ఆనంద్ నాయకులు నెలికంటి నరసింహ చికూరు ఈదయ, శ్రీను. రహీం. గుణముని రాములు గుణమును కృష్ణ. కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.








## గుండ్రాంపల్లిలో ప్రారంభమైన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**చిట్యాల, మార్చి23, (వార్త వేదిక సూర్య):**
చిట్యాల మండలం గుండ్రాంపల్లిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. ఈనెల 28 శుక్రవారం వరకు జరిగే ఉత్సవాలను గ్రామ స్తులు గణపతి పూజ ధ్వజ రోహణంతో ఘనంగా ప్రారంభించారు.

ఈ ఆలయం యొక్క చరిత్ర వివరాలలోకి వెళితే త్రేతాయుగంలో లంకలో ఉన్న సీతమ్మను తీసుకురావడానికి లంకకు





వెళ్లిన శ్రీరామచంద్రుడు రామ రావణ యుద్ధంలో రావణాసురుడు అవసాన దశలో ఉన్నప్పుడు శ్రీరామచంద్రునితో ఇలా అన్నాడు రామా నేను పరమశివ భక్తున్ని నేను నా దైవానికి కోటిలింగాలని ప్రతిష్టించాలని నా కోరిక అట్టి లింగాలను నేను ప్రతిష్టించలేక పోతున్నాను కావున నీవు నాపై యుద్ధంలో నన్ను జయించినావు కనుక నా యొక్క కోరిక తీర్చాలంటూ వేడుకున్నాడు.

రావణాసురుని చివరి కోరిక మేరకు శ్రీరామచంద్రుడు వివిధ ప్రాంతాలలో శివలింగాలను ప్రతిష్టించుకుంటూ వెళ్తూ గుండ్రాంపల్లి వద్ద. పచ్చని చెట్లతో కూడిన ఎత్తైన కొండపైన పకృతి రమణీయమైన ప్రదేశంలో పంచలింగాలను ప్రతిష్టించాడని స్థల పురాణం చెబుతుంది. పంచలింగాలు అనగా మొదటిది వాయు లింగం. రెండవది పృధ్వి లింగం. మూడవది తేజో లింగం. నాల్గవది ఆకాశ లింగం. ఐదవది జల లింగం.

కాకతీయ కాలంలాటి చివరి రాజు అయిన ప్రతాపరుద్రుని రెండవ భార్య అయినా రాణి ముప్పమ దేవి 1316 సంవత్సరంలో ఇక్కడ పర్యటించినట్టు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్కడి పంచలింగాలను దర్శించుకున్న తరుణంలో ఇక్కడ ఒక అద్భుతమైన శివాలయాన్ని నిర్మించాలని అనుకున్నారు వేను వెంటనే శివాలయంను నిర్మించారు.

ఇక్కడ శివాలయం తో పాటు గుట్ట కింద బాగాన ఏకాశిలతో కూడిన ఒక అద్భుతమైన భారీ నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నంది విగ్రహం పై 2001 సంవత్సరములు కొందరు ముష్కరులు నంది యొక్క చెవులని ముందు భాగాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ఆ తర్వాత 2003 గుప్త నిధుల పేరుతో ఈ భారీ నంది విగ్రహాన్ని రెండు ముక్కలుగా చేయడం ఇప్పుడు ఈ విగ్రహాన్ని తాత్కాలికంగా అతికించి ఈ నంది విగ్రహం ముందు మరొక నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

గుట్ట ఉత్తరభాగాన కాకతీయుల కాలంలో నిర్మించిన రాతి కట్టడాలతో సుందరమైన కోనేరు నిర్మించడం జరిగింది పంచలింగాలను దర్శించుకునే ముందు ఈ కోనేరులో సానంఆచరించి పంచలింగాలను దర్శించుకునే ఆనవాయితీ ఉంది ఈ కోనేరు కట్టడం చూడడానికి అందమైన గదులతో నిర్మితమైనది. పూర్వకాలంలో రాజులు యోగులు ఋషులు ఈ కోనేరు లో సానంమాచరించి ధ్యానం చేసేవారు. కాలక్రమేనా కోనేరు శిధిలమవడంతో ఈ మధ్యనే భక్తుల ప్రమేయంతో కోనేరుని పునరుద్ధించుకున్నారు. పక్కనే ఉన్న చెరువులో నీటి ఉండడం ద్వారా కోనేరులో పుష్కలంగా నీరు ఉంటుంది. ఈ కోనేరు గుట్ట పైన ఉన్న పంచలింగాలకు పుష్కరిణిగా పిలబడుతుంది. కోనేరులో స్థానమాచరిస్తే సంపూర్ణ ఆశీస్సులుగా పొందుతారని ప్రతీతి.

ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా గ్రామంలోని గర్భగుడిలో ఉన్నటువంటి ఉత్సవ విగ్రహాలని ఊరేగింపుగా గుట్టపైకి తీసుకెళ్లి గుట్టపై ప్రత్యేక పూజలు చేసి

ప్రతి సంవత్సరం పాల్గుణ మాస బహుళ అష్టమి నుండి పాల్గుణ బహుళ చతుర్దశి వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. పాల్గుణ బహుళ దశమి రోజున పార్వతీ పరమేశ్వరులకు కళ్యాణోత్సవాన్ని మరియు చిన్నరథోత్సవాన్ని నిర్వహిస్తారు. పాల్గుణ బహుళ ఏకాదశి రోజున పెద్ద రథోత్సవం. అగ్నిగుండాలు



నిర్వహిస్తారు. పాల్గుణ బహుళ ద్వాదశి రోజున చక్ర రథోత్సవం ఘనంగా నిర్వహించి తెల్లవారుజామున చతుర్దశి రోజున గ్రామ గర్భగుడి ప్రవేశం స్వామివారి చేస్తారు.

ఈ ఆలయంలో ప్రతి అమావాస్య రోజున వేలాది మంది భక్తులతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహిస్తారు ఈ మధ్యనే అమావాస్య రోజున జాగరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ఈనెల 22వ తేదీ నుంచి 28 వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. తేదీ 22 రోజుల గణపతి పూజ ధ్వజారోహణం అంకురార్పణ మొదలుకొని 24వ తేదీ పార్వతీ పరమేశ్వర కళ్యాణం మరియు చిన్న రథోత్సవం జరుగును. తేదీ 25 రోజున మంగళవారం సాయంత్రం 16 బండ్లు తోపాటు పెద్ద రథోత్సవం అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించబడును. తేదీ 27వ గురువారం చక్ర రథోత్సవం తో పాటు బ్రహ్మోత్సవాలు ముగింపు పలుకుతాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యొక్క బ్రహ్మోత్సవాలను మొక్కులు తీర్చుకుంటారు

## ఘనంగా శ్రీధర్‌రావు తనయుడు అభిశ్రీ పుట్టినరోజు వేడుకలు

### - హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రముఖులు

**హైదరాబాద్,మార్చి23, (వార్త వేదిక సూర్య):**
వాల్లో ఇన్‌ఫ్రా సీఎండీ శ్రీధర్ రావు తన కుమారుడి జన్మదిన వేడుకలను జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిశ్రీకి ఆయన మినీ కూపర్ కారును బహుమతిగా ఇచ్చారు. పుట్టినరోజు వేడుకలు ఆధ్యాతం మిలన్, లండన్, దుబాయ్ ఆర్కిటెక్ట్‌లతో భారీ లైటింగ్ సొభగులతో అంగరంగ వైభవంగా సాగింది.

ఈ వేడుకకు రాజకీయ ప్రముఖులు కర్ణాటక శాసనసభ స్పీకర్ యూటీ ఖదీర్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతు మాధవరెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేంద్రరెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ రెడ్డి, నకెరికల్ ఎమ్మెల్యే వీరేశం, ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, వరంగల్ ఎంపి బలరాం నాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,



ఎంపి ఈటల రాజేందర్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్, రాజ్యసభ ఎంపీ గాయత్రీ రవి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, మత్స్యకార బోర్డు చైర్మన్ మెట్టు సాయి కిరణ్, దీపాలీ శుక్లా, చెన్నై ఫిల్మ్ ప్రొడ్యూసర్ డా.మురళీ మనోహర్, టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల, హైదరాబాదు డిసిసి ప్రెసిడెంట్ రోహన్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ ఎ.మహేశ్వర్ రెడ్డి, సురేంద్ర చెన్నై, వెంకట్ పులి జీనియస్ జంక్షన్ లిమిటెడ్, నరేంద్ర మున్నలూరి ఆర్టిస్ ఇంటర్నేషనల్, శ్రీకాంత్ ఎడ్విన్ సాఫ్ట్, సంఘమిత్ర సీఈఓ, సిఎండీ గోజీల్ న్యూయార్క్, తహేర్ మహి చైర్మన్ శ్రీనిధి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వంశ లతో పాటు సినీ ప్రముఖులు రాజశేఖర్, జీవిత, కేథరిన్ థ్రెసా, లహరి శేరీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర నుంచి రాజకీయ ప్రముఖులు హాజరై అభిశ్రీ నిండు నూరేళ్లు సిరిసంపదలతో, ఆయుఆరోగ్యతో జీవించాలని ఆకాంక్షించారు.

## భగత్ సింగ్, రాజగురు, సుక్‌దేవ్‌ల ఆశయాలను కొనసాగించాలి

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**చౌటుప్పల్,మార్చి23, (వార్త వేదిక సూర్య):**
భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్‌ల 94 వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం కందాల రంగారెడ్డి భవనంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అతిపిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం ఉరి తాళ్లను ఏగతాళి చేసిన మహనీయులని అన్నారు . దేశభక్తి చిన్న వయసు నుండి పుణికపుచ్చుకొని పరాయి పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రారంభించిన భగత్ సింగ్ అని కొనియాడారు. ప్రాణ త్యాగాలను త్యాగం చేసి సాధించిన స్వాతంత్రంలో నేటికి కూడా అందరికీ ఉచిత విద్య వైద్యం అందించకపోవడం పాలకుల పరిపాలన కారణమని అన్నారు. సేవా రంగమైన రాజకీయాలను కూడా వ్యాపార రంగంగా మార్చి ప్రజలను మభ్యపెట్టి గద్దనెక్కుతున్నారని అన్నారు. ధరల పెరుగుదల,నిరుద్యోగం అవినీతి పెరుగుదల సమాజం ఎటువైపు వెళుతుందని అన్నారు. విద్యార్థి యువత మహనీయుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలని, రాజ్యాంగ ఫలాలను అందరికీ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం అని అన్నారు




ప్రభుత్వాల మార్పు కాదు ప్రజల జీవన విధానం మారాలని అన్నారు డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ పోరాటాలకే పరిమితం కాకుండా రక్తదాన శిబిరాలతో సేవా కార్యక్రమాలలో ముందంజలో ఉంటుందని అభినందించారు. రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ విజయమోహన్, ఎస్సై.యాదగిరి గౌడ్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు గంగాదేవి సైదులు, రాగిరి



కిష్టయ్య,గోశిక కరుణాకర్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు బోదాసు నరేష్ గుడ్డేటి సుజిత్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు గండని లక్ష్మీపతి, పల్లె శివకుమార్, రత్నం శ్రీకాంత్, నత్తి నరేష్,సామిడి నాగరాజు రెడ్డి, మానే కుమారస్వామి, బోయ పృధ్వి,వనం విజయ్ కుమార్, జంగిలి మహేష్,బోయ నగేష్, జంగిలి సాయి,సుక్క శ్రీకాంత్,దోనూరి శ్రావణ్, సంతోష్, పాలమాకుల రాకేష్, చింతకింది సుందర్ పాల్గొన్నారు.

## ఎండిపోయిన వరి పంటలకు ఎకరానికి 30వేలు నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలి

### జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ మండల కార్యదర్శి పల్లెల అంజయ్య

**యాదాద్రి భువనగిరి,మార్చి23, (వార్త వేదిక సూర్య):**
ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి 30 వేలు రూపాయలు నష్టపరిహారం రైతులకు ఇచ్చే ఆదుకోవాలి సిపిఎం డిమాండ్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య మాట్లాడుతూ...భువనగిరి మండలం నందనం గ్రామ పరిధిలో సింగిరెడ్డిగూడెంలో ఎండిపోయిన వరి పంట పొలాలకు ఎకరానికి 30 వేలు రూపాయలు రైతులకు ఇచ్చే ఆదుకోవాలని ఆదివారం సిపిఎం పోరుబాట భాగంగా గ్రామంలో సిపిఎంశాఖ ఆధ్వర్యంలో గ్రామంలో తిరుగుతూ సింగిరెడ్డిగూడెంలో రైతులతో కలిసి సమస్యలు తెలుసుకోవడం జరిగింది చిన్నేరు ఆగు కు చెక్ డాం లేక గ్రౌండ్ వాటర్ తగ్గిపోవడం వల్ల బోర్లలో నీళ్లు తగ్గడంతో సుమారు 20 నుంచి 30 ఎకరాల వరకు పొలాలు ఎండిపోతున్నాయని చేతికి అందిన పంట ఎండిపోతుంటే రైతులు దిక్కు దోస నీ స్థితిలో రైతులు ఉన్నారు బొక్క భూపాల్ రెడ్డి అనే రైతు నాలుగు ఎకరాల పొలము ఎండిపోవడం వల్ల రైతు ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు స్వరూపంగా ప్రకాష్ మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, శాఖ కార్యదర్శి కొల్లూరు సిద్దురాజు, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..






## సి.సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**వలిగొండ, మార్చి 23 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలో ఆదివారం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మంజూరు అయిన 10 లక్షల రూపాయల విలువగల సిసి రోడ్డు నిర్మాణపనులకు మాజీ సర్పంచ్



చేగూరి బిక్షపతి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ ప్రజల దాహార్తి తీర్చడానికి చేగూరి మల్లేషన్న యువసేన సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చేగూరి మల్లేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారగొని నర్సింహ్మా, మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్, నాయకులు నారగోని రాములు, పెద్దులు, యాదయ్య , అజయ్, పరమేష్, బొల్లారం మల్లేష్ , ఏసూరి మల్లేశం, గోరిగె వెంకటేష్ , నారగొని రాజు, పడమటి గణేష్ రెడ్డి, మురళి, మల్లేషన్న యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ సేవలు చిరస్మరణీయం

**మోత్కూరు,మార్చి 23(వార్త వేదిక సూర్య):**
భారత దేశంలో బ్రిటిష్ పరిపాలన వ్యతిరేకిస్తూ యుక్త వయస్సులోనే విప్లవవాత్మకంగా ఉద్యమాలను చేపట్టిన యువత సన్మారంలో బాటలో నడిపించిన స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ సేవలు చిరస్మరణీయమని సి.పి.ఐ.జిల్లా సహాయ కార్యదర్శి



యానాల దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మోత్కూరులో కె.ఆర్.( సి.పి.ఐ.) భవనంలో ఆయన 94 వ, వర్థంతి ఏ.ఐ.వై.ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ తన చిన్నతనం నుంచే ఉద్యమాలు అలవార్చుకొని పరాయి పాలన వద్దు..స్వయం పాలన ముద్దు అంటూ .20 ఏళ్ల వయస్సులోనే భారతవాణిని వినిపించిన గొప్ప పోరాట యోధుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ , ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్పలపల్లి ప్రశాంత్, గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు గొలుసుల యాదగిరి, ఏ.ఐ.వై.ఎఫ్ నాయకులు దాసరి చింటూ కూరేళ్ల ప్రశాంత్, చెడిపల్లి అరవింద్, అన్నెపు క్రిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## బత్తిని రాజు గౌడ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**మోత్కూరు, మార్చి 23( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పనకబండ గ్రామానకి చెందిన సామాజిక సేవకుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బత్తిని రాజు గౌడ్ తన స్వగ్రామంతోపాటు రాష్ట్రంలో వివిధ గ్రామాలకు చెందిన నిరుపేదలకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు చేయూత, వృద్ధులకు ఆసరా వంటి కార్యక్రమాలు చేయడంతో తమిళనాడు కేంద్రంలో అంతర్జాతీయ పి.ఎస్.విశ్వవిద్యాలయం ఆయన సేవలను గుర్తించి డాక్టరేట్ సర్టిఫికెట్ అందజేసింది. ఈ సందర్భంగా రాజు మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ తాను చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి తమిళనాడు కు




చెందిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఇంచార్జి ప్రొఫైసర్ డాక్టర్ ఎస్.చల్లాద్రి వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ.ప్రమోద్ రాజేంద్రన్ చీఫ్ డైరెక్టర్ సౌత్ ఇండియా యు.ని.ఐ.పి.సి. డాక్టర్ లక్ష్మీ కాంతం చైర్మన్ ఎస్.హెచ్.ఆర్.డి.ఓ.సి.డాక్టర్ వల్లపొడి వెంకట రత్నం గార్లచే డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు చెప్పారు.సమాజ అభివృద్ధికి సహకరించిన రాజు గౌడ్ పనితీరుపై అభినందించినట్లు తెలిపారు. తాను సంపాదించిన దానిలో ప్రజలకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని అవార్డులు మరింత బాధ్యతను పెంచు తాయని రాజు పేర్కొన్నారు. అవార్డు అందించిన విశ్వవిద్యాలయ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు కలిసిన బాబు

**బొమ్మలరామారం, 23 మార్చి(వార్త వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం పుట్టినరోజు సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాసారం బాబు కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.









## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

### టీవీ ఎస్ ఎక్సెల్ వాహనాన్ని వెనుక నుండి ఢీ కొట్టిన షిఫ్ట్ కార్

**మోటకొండూరు, మార్చి 23( వార్తా వేదిక సూర్య):** కారు ఢీకొని ఒక వ్యక్తికి గాయాలు అయిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తి రెడ్డి గూడెం గ్రామంలోని శ్రీ దుర్గా వైన్స్ ఆవరణలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది . రాయగిరి వైపు నుండి వస్తున్న టీ ఎస్ 05 ఈకే 6697 నంబర్ గల తెలుపు రంగు షిఫ్ట్ కార్ వైన్స్ ఆవరణలో టీ ఎస్ 30 సీ 8074 నంబర్ గల టీవీ ఎస్ ఎక్స్ ఎల్ నీ ఢీకొట్టింది.ఈ ఘటనలో టివి ఎస్ వాహనంపై ఇద్దరు ప్రయాణిస్తుండగా ఒకరు సురక్షితంగా బయటపడగ చాడ గ్రామానికి చెందిన సొప్పరి లింగయ్య (50)కి గాయాల య్యాయి, స్థానికులు అంబులెన్స్ సమాచారం అంది వ్వగా రావడానికి సమయం పడుతుందని స్థానికులు ప్రైవేటు వాహనంలో అంబులెన్స్ కు ఎదురుగా వెళ్లి కాటేపల్లి గ్రామం వద్ద అంబులెన్స్‌లో భువనగిరి ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు.

**ఢీకొట్టిన కారు పల్టీ**

ముత్తిరెడ్డిగుడెం గ్రామంలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదానికి కారణమైన షిఫ్ట్ కారు వైన్స్ వద్ద టీవీఎస్ ఎక్సెల్ నీ ఢీకొట్టి ఆపకుండ అలానే వెళ్లిపోయింది.

రోడ్డు ప్రమాదానికి తనే కారణం అయ్యానని గ్రహించిన డ్రైవర్ అతివేగంగా వెళుతూ తప్పించు కోవాలనే ప్రయత్నంలో ముత్తిరెడ్డిగూడెం గ్రామ శివారులో మూలమలుపు వద్ద ఏకు చంద్రారెడ్డి ఇంటి ఆవరణలో కారు అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఘటనకు కారణమైన కారులో డ్రైవర్ ఒక్కరే ప్రయాణిస్తున్నారు. అతనీ పెరు పసుపులేటి సురేష్ మోత్కూర్ కి చెందిన వాడిగా సమాచారం, అతడు విద్యుత్ శాఖలో ఆర్టిజన్ గా విధులు నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. కారు పల్టీ ఘటనలో డ్రైవర్ కి స్వల్ప గాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.




## మెగా హెల్త్ క్యాంపును సందర్శించిన కలెక్టర్, ఎంపీ

**బొమ్మలరామారం, 23 మార్చి(వార్తా వేదిక సూర్య):** మండలంలోని యావాపూర్ తండా గ్రామపంచా యతీలో మెడి కవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా



కలెక్టర్ హనుమంతరావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజారోగ్యం కాపాడడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుం దన్నారు. గ్రామీణ ప్రాంతం ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ద్వారా వైద్య సేవలు అందించడానికి ముందుకు వచ్చిన మెడికవర్ హాస్పిటల్ సేవలను అభినందించారు. మెరుగైన వైద్య శిబిరాలను సద్వి నియోగం చేసుకొని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండా లని సూచించారు. అనంతరం ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను వివరాలను అడిగి తెలుసుకున్నారు.



కార్యక్రమంలో మండల వైద్యాధికారులు, సిబ్బంది, మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది, కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగరిగారి ప్రీతమ్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

**మోత్కూరు, మార్చి 23 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ జన్మదినం సందర్భంగా మోత్కూరులో అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మమ్మద్ సమీరుద్దీన్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, ఎన్.ఎస్. యు.ఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెంట సురేష్ ,మాజీ అధ్యక్షులు మెంట నగేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న , మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు నాయకులు ఆయాజ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి కిరణ్,, దాసరి ప్రవీణ్ కప్పే వెంకన్న, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డితో వెళ్తున్న ట్రాక్టర్ మంటలు

### తృటిలో తప్పిన ప్రమాదం

**మోత్కూరు, మార్చి 23( వార్త వేదిక సూర్య):** గడ్డి వెళ్తున్న ట్రాక్టర్" కు విద్యుత్ తీగలు మంటలు చెలరేగిన ఘటన మోత్కూరు మండలం ముషిపట్ల గ్రామంలో చేటుచేసుకుంది. వివరాలు వెళితే ఆత్మకూరు (ఎం) నోముల సిద్దా రెడ్డి అనే రైతు





మోత్కూరు మండలం ముషిపట్ల గ్రామానికి చెందిన బిళ్ళ కోమటి ఆనందం అనే రైతు దగ్గర గడ్డి కొనుగోలు చేసి ట్రాక్టర్ తో బెళ్తున్న క్రమంలో గ్రామ పరిధి లోకి రాగానే విద్యుత్ తీగలు గడ్డి కి అంటుకొని మంటలు చెలరేగడంతో స్థానికులు మోత్కూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అగ్నిమాపక వాహన సిబ్బంది చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో గడ్డి మాత్రమే పూర్తిగా కాలిపోయిందని..డ్రైవర్ సురక్షితంగా బయటికి పడ్డారని ట్రాక్టర్ కూడా ఏలాంటి నష్టం జరగలేదని అగ్నిమాపక అధికా రులు తెలిపారు. గడ్డితో వెళ్లే వాహన దారులు విద్యుత్ వైర్లను సరి చూసుకొని జాగ్రత్తగా వెళ్లాలని అధికారులు సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

### భా.జ.పా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడ్ల రాము డిమాండ్

**మోత్కూరు, మార్చి 23 (వార్త వేదిక సూర్య):** స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని భా.జ.పా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడ్ల రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు దాటిన నేటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. అధికారం కోసం ఎన్నికల ముందు అనేక హామీలలో భాగంగా పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు 2500, కళ్యాణ్ లక్ష్మి పథకానికి లక్ష రూపాయలతో పాటు



తులం బంగారం లతో పాటు అనేక హామీలు ఇచ్చి నేటికీ వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాము ఆరోపించారు. రానున్న ఎన్నికలు వచ్చిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టనున్నారని .. అందుకు ఇటీవల ఎమ్మెల్సీ లలో భా.జ.పా. విజయ సంకేతం ఎగర వేసిందని.. 2028 సం..లో తెలంగాణలో కాషా జండా ఎగరడం ఖాయమని అన్నారు.

## బీబీనగర్ విజిపి వెంచర్‌లో గ్రామపంచాయతీకి కేటాయించిన నాలుగు ఎకరాల స్థలాన్ని విక్రయించిన వారిపై, వారికి సహకరించిన గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

**బీబీనగర్, మార్చి 23 (వార్త వేదిక సూర్య):** బీబీనగర్ విజిపి వెంచర్ లో గ్రామ పంచాయతీకి చెందిన నాలుగు ఎకరాల స్థలాన్ని విక్రయించినవారిపై, వారికి సహకరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివారం రోజున బీబీనగర్ లో 40 ఎకరాలతో కూడిన విజిపి వెంచర్ ను సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ 2000 సంవత్సరంలో డిటిసిపి అప్రూవల్ లేఅవుట్ ద్వారా సర్వే నెంబర్ 402, 403 లతోపాటు 395, 396 లలో కొంత భాగం మొత్తం సుమారు 40 ఎకరాలతో వెంచర్ చేసిన సందర్భంగా డిటిసిపి నామ్స్ ప్రకారం గ్రామపంచాయతీకి 10% స్థలాన్ని కేటాయిం చారన్నారు. ఈ మధ్యకాలంలో కేటాయించిన ఆ నాలుగు ఎకరాల స్థలాన్ని ప్లాట్లుగా చేసి విక్రయించారని తెలిపారు. ఇట్టి స్థలాన్ని విక్రయించిన వారి పైన, అందుకు సహకరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి పైన, పై అధికారుల పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. విక్రయించిన ఈ స్థలంలో విచిత్రం ఏమిటంటే 391, 392, 393, 394 ప్లాట్లలో ఒక్కో రూము నిర్మించినట్లుగా రిజిస్ట్రేషన్ ఆఫీసులో మ్యాపు చూపించి రిజిస్ట్రేషన్ చేయించారు. ఇట్టి ప్లాట్లలో ఇండ్లు నిర్మాణం అయినట్టుగా గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంటి నెంబర్లను కేటాయిస్తూ ఆన్లైన్లో కూడా నమోదు చేశారని అన్నారు. ఇదే విజిపి




వెంచర్ పక్కన 2004లో సిపిఎం చేసిన పోరాటం ఫలితంగా ఏర్పడ్డ ఇందిరమ్మ కాలనీలో సొంత ఇండ్లను నిర్మించుకున్నవారి దగ్గర ఇంటి ఆస్తి పన్నును సిబ్బంది వసూలు చేసి ఇంటి నెంబర్లను కేటాయించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మాత్రం ఇట్టి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయకుండా కేవలం రివిజన్ రికార్డులో (ఆఫ్ లైన్) మాత్రమే నమోదు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇండ్లు లేని ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయించి ఆన్లైన్లో నమోదు చేసిన గ్రామపంచాయతీ అధికారులు, వాస్తవంగా నిర్మాణమై ఉన్న ఇండ్ల వివరాలను ఎందుకు ఆన్లైన్లో నమోదు చేస్తలేరో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఖాళీ స్థలాలను ఆన్లైన్లో నమోదు చేయుటకు ఎంతకు అమ్ముడు పోయారో కూడా తెలపాలన్నారు.

తాము ఇష్టానుసారంగావిధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పైన, ప్రస్తుతం ఉన్న మండల పంచాయతీ అధికారి పైన, వీరికి సహకరించిన పై అధికారుల పైన చర్యలు తీసుకొని, బీబీనగర్ లో వివిధ కాలనీలలో సొంత ఇల్లు నిర్మాణం చేసుకొని ఆస్తి పన్ను చెల్లిస్తున్న వారి వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం చేసే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ నాయకులు దండెబోయిన శ్రీశైలం, మేగోటి బిక్షపతి, రాంబాబు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి తల్లిదండ్రుల మిత్రులు సహకారం

**వార్తా వేదిక సూర్య: చిట్యాల మార్చి 22**
చిట్యాల మండలం ఏపూర్ గ్రామానికి చెందిన గుమ్మి వీణ – ఉపేందర్ రెడ్డి దంపతుల కుమారుడు మనోజ్ రెడ్డి (18) హైదరాబాదులో ఇంజనీరింగ్ చదువుతున్నాడు.

ఇటీవల కాలేజీకి వెళుతుంటే తుర్కయంజాల వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది, విషయం తెలిసిన వీణ పాటు గుంద్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2003 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మీకు మేము అండగా ఉంటామని మనో ధైర్యాన్ని కల్పించి, వారు సమకూర్చిన 44500/- రూపాయలను వారికి అందజేయడం జరిగింది.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**